తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 23 ఫిబ్రవరి 2025 | పేజీలు-18

## కార్పోరేట్ సంస్థల సేవలో తరించేందుకే కేంద్ర బడ్జెట్




## పామాయిల్ సాగులో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో

# నిలబడాలి

- దేశంలో మంచి నూనె కొరతను అధిగమించేందుకు పామాయిల్ సాగుని పెంచాలి
- ప్రతి జిల్లాకు ఒక పామాయిల్ కంపెనీ స్థాపించడం ప్రభుత్వ లక్ష్యం
- సాగుకు ప్రభుత్వం ఎకరాకు రూ.51 వేల సబ్సిడీ
- ఉప వైద్య కేంద్ర భవనం, వ్యవసాయ గోదాం,మార్కెట్ యార్డు నిర్మాణం, పామాయిల్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- పామాయిల్ సాగు వల్ల సంవత్సరానికి ఎకరాకు రూ.1.5 లక్షల ఆదాయం:ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మెన్. చిన్నా రెడ్డి
- రైతుల సమస్యలు తన సమస్యలు గా భావిస్తున్న సీఎం. రేవంత్ రెడ్డి :ఎంపీ. మల్లు రవి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):**

దేశంలో ఉన్న మంచి నూనె కొరతను అధిగమించి ఇతర దేశాలకు ఎగుమతి చేసేస్తాయికి ఎదిగేందుకు అత్యధికంగా పామాయిల్ సాగుని పెంచాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.శనివారం రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించారు..వనపర్తికి చేరుకున్న మంత్రి. తుమ్మల నాగేశ్వర్ రావు ముందు పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఉప వైద్య కేంద్ర భవనం, మోజర్ల గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 8.38 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన వ్యవసాయ గోదాముల సముదాయానికి శంఖుస్థాపన చేశారు.అదేవిధంగా పెబ్బరులో రూ. 5.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మరో వ్యవసాయ గోదాము 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగినది, రూ. 44 లక్షల వ్యయంతో వ్యవసాయ కార్యాలయ అదనపు భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. - మిగతా2లో

## సికింద్రాబాద్‌లోని ఇరిసెట్‌లో మొట్టమొదటి జాతీయ రైల్వే చర్మవ్యాధి నిపుణుల సమావేశం-2025




భారతీయ రైల్వే ఆరోగ్య సేవలలో మొట్టమొదటి జాతీయ రైల్వే చర్మవ్యాధి నిపుణుల సమావేశం ఈరోజు అంటే ఫిబ్రవరి 22, 2025న సికింద్రాబాద్‌లోని ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్స్ (ఇరిసెట్) ఆడిటోరియంలో ప్రారంభమైంది. న్యూఢిల్లీలోని రైల్వే బోర్డు డైరెక్టర్ జనరల్ (రైల్వే హెల్త్ సర్వీసెస్) డాక్టర్ మాన్ సింగ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సదస్సును అధికారికంగా ప్రారంభించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ ( పి సి ఎం డి ), - మిగతా2లో

## పట్టభద్రులంతా ఓటు హక్కును వినియో గించుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే విజయం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి



# పామాయిల్ సాగులో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలబడాలి

-మొదటిపేజీ తరువాయి

రూ. 3.00 కోట్లతో పెబ్బేరులో ఇంతకుముందు కాలిపోయిన మార్కెట్ యార్డు గోదాము పునర్నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.అనంతరం గోపాల్ పేట మండలం బుద్దారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామిని దర్శనం చేసుకున్నారు.అక్కడే గోపాల్ పేట మండలం పోల్కేపాడ్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ యార్డు, ఘనపూర్ మార్కెట్ యార్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.అనంతరం దేవరకద్ర నియోజకవర్గంలోని సంకిరెడ్డి పల్లి గ్రామంలో ప్రీయునిక్ సంస్థ ద్వారా నిర్మించనున్న పాయిల్ ఫ్యాక్టరీకి ఆయన భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా పామాయిల్ రైతులతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వ్యవసాయ శాఖ మంత్రి. తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ భారత దేశంలో ప్రజలకు అవసరమైన మేరకు వంట నూనె ఉత్పత్తి లేకపోవడం వల్ల ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని తద్వారా మన ఫారెన్ నిల్వలు ఇతర దేశాలకు చెల్లించడం జరుగుతుందన్నారు.దేశంలో వంట నూనెల లోటు భర్తీ చేయాలంటే 70 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు.తక్కువ పెట్టుబడి తో అత్యధిక లాభం పొందే పంట పామాయిల్ పంట మాత్రమే అని అన్నారు.పామాయిల్ సాగుకు ప్రభుత్వం ద్వారా ఎకరాకు 51 వేల సబ్సిడీ ఇస్తుందన్నారు.మొక్కల పంపిణితో మొదలుకొని డ్రిప్, 4 సంవత్సరాల వరకు అంతర్ పంట సబ్సిడీ కింది ఎకరాకు 4200 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు.ఆయిల్ పామ్ కంపెనీ వారు రైతులతో ఒప్పందం చేసుకుని పంట చేతికి వచ్చాక నేరుగా కంపెనీ వారే కొనుగోలు చేసుకుంటారని చెప్పారు.ప్రస్తుతం పామాయిల్ గెలలు మార్కెట్ లో టన్నుకు 20,487 రూపాయల ధర పలుకుతుందనీ త్వరలోనే 25 వేలకు చేరుకుంటుందని తెలియజేశారు.ఇప్పుడు భూమి పూజ చేస్తున్న పామాయిల్ కంపెనీ,ఆగష్టు 15 నాటికి ప్రారంభోత్సవం చేస్తామని..అదేవిధంగా బీచ్ పల్లి వద్ద ఉన్న వేరుశనగ ఆయిల్ కంపెనీని మరమ్మతులు చేసి పామాయిల్ కంపెనీగా ఇదే సంవత్సరంలో ప్రారంభించుకుంటామని భరోసా ఇచ్చారు.రైతులు రాష్ట్రంలో అత్యధికంగా పామాయిల్ సాగు చేపట్టాలని, రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో పామాయిల్ తోట సాగు చేయించి ప్రతి జిల్లాకు ఒక పామాయిల్ కంపెనీ స్థాపించడం ప్రభుత్వ లక్ష్యంగా ప్రకటించారు.రైతులు పంట మార్పిడి వైపు అలోంచించాలని వనపర్తి జిల్లాలో 11 వేల ఎకరాల్లో సాగుకు లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.పామాయిల్ సాగులో భారత దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలబడాలని తెలిపారు.దేవరకద్ర శాసన సభ్యులు. మధుసూదన్ రెడ్డి , వనపర్తి శాసన సభ్యులు. మేఘా రెడ్డిలు అడిగిన అన్ని అభివృద్ధి పనులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.సంకిరెడ్డి పల్లి గ్రామ ప్రజలకు పామాయిల్ కంపెనీ వల్ల ఎలాంటి నష్టం జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, అవసరం అయిన వారు కోరుకుంటే ఇక్కడి నుంచి తరలించడానికి సైతం వెనూకాడమని హామి ఇచ్చారు.

**పామాయిల్ సాగు వల్ల మంచి ఆదాయం:ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి**

పామాయిల్ సాగు వల్ల సంవత్సరానికి ఎకరాకు 1.5 లక్షల ఆదాయం వస్తుందని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి తెలియజేశారు.వనపర్తి జిల్లా ప్రజలు ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న పామాయిల్ కంపెనీ ఎట్టకేలకు ఈరోజు భూమి పూజ చేసుకోవడం జరిగిందని, త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రీయునిక్ సంస్థను కోరారు. జిల్లాలో ఇది వరకే సాగు చేసిన పంటకు గెలలు కోతకు వస్తున్నాయని, వాటిని కోసిన 24 గంటల్లో అయిల్ గా మార్చాల్సి ఉంటుందని లేనియెడల అది పనికిరాకుండా పోతుందన్నారు. భారత దేశం వంటనూనెలు, పప్పు దినుసుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.వేరుశెనగ హెక్టారులో తీసిన వేరుశెనగ నుండి వంట నూనె 0.4 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అయితే పామాయిల్ గెల నుంచి హెక్టారుకు 4 మెట్రిక్ టన్నుల వంట నూనె ఉత్పత్తి అవుతుందన్నారు. పామాయిల్ సాగు వల్ల సంవత్సరానికి ఎకరాకు 1.5 లక్షల ఆదాయం వస్తుందని తెలియజేశారు.

**రైతుల సమస్యలు తన సమస్యలు గా భావిస్తున్న సీఎం. రేవంత్ రెడ్డి:ఎంపీ.మల్లు రవి**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ అని, బడుగు బలహీన వర్గాలు, రైతుల సమస్యలు తన సమస్యలుగా భావించి పరిష్కరిస్తున్నారని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు.ఇంటింటి సర్వే, కులగణన విజయవంతంగా పూర్తి చేసి ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు.

**10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం ను మంజూరు చేయాలి:దేవర కద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి**

దేవరకద్ర నియోజకవర్గంలో మరో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం ను మంజూరు చేయాలని స్థానిక శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి మంత్రి. తుమ్మల నాగేశ్వర్ రావుని కోరారు.సంకిరెడ్డి పల్లిలో పామాయిల్ కంపెనీ ఏర్పాటు వల్ల పర్యావరణ హానికర వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.సహకార సంఘాల అధ్యక్షులు పదవీకాలం మరో 6 నెలలు పొడిగించినందున ధన్యవాదాలు తెలిపారు.భుత్పూర్ అడ్డాకుల మధ్య మరో మార్కెట్ యార్డు మంజూరు చేయాలని,మండలాల్లో వ్యవసాయ అధికారులకు కార్యాలయాల కొరత ఉందని వాటిని మంజూరు చేయాలన్నారు.రైతులకు వ్యవసాయ పనిముట్లు మంజూరు చేయాలని కోరారు.ఆయిల్ పామ్ కంపెనిలో పనిచేసేందుకు ఈప్రాంత ప్రజలకే ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

**జిల్లాలో 5500 ఎకరాల్లో రైతులు పామాయిల్ సాగు:వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి**

వనపర్తి జిల్లాలో 1680 మంది రైతులు 5500 ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తున్నారని, త్వరలో 10 వేల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.ఉద్యానవన శాఖలో సిబ్బంది కొరత ఉందని వాటిని భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.మూడు వంతెనల నిర్మాణానికి అనుమతులు తీసుకున్నామని, జిల్లాలో వేరు సెనగ సాగు ఎక్కువగా ఉన్నందున, పెద్ద మందడి మండలంలో వేరు శెనగ పరిశోధన కేంద్రం మంజూరు చేయాల్సిందిగా మంత్రిని కోరారు.వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యాన వన శాఖ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సైతం మాట్లాడారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి .వెంకటేశ్వర్లు,ఆర్డీఓ సుబ్రమణ్యం , వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మార్కెట్ యార్డు చైర్మన్ ప్రశాంత్, పి.ఏ.సి.ఎస్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌లోని ఇరిసెట్ లో మొట్టమొదటి జాతీయ రైల్వే చర్మవ్యాధి నిపుణుల సమావేశం-2025

-మొదటిపేజీ తరువాయి

దక్షిణ మధ్య రైల్వే %ద% రైల్ డెర్మ్ కాన్ - 2025 చీఫ్ పాట్రన్ డాక్టర్ నిర్మలా రాజారామ్‌బీ లాలాగూడ లోని సెంట్రల్ రైల్వే హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ మరియు రైల్ డెర్మ్ కాన్ అధ్యక్షుడు డాక్టర్ ఐ . శివ నాగ ప్రసాద్ కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఒక ఈ మైలురాయి ..దేశవ్యాప్తంగా వివిధ జోనల్ రైల్వేలు %ద% డివిజన్లకు చెందిన వంద మందికి పైగా చర్మవ్యాధి నిపుణులు మరియు వైద్య నిపుణులను ఒకచోట చేర్చి, భారతీయ రైల్వే ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో చర్మవ్యాధి సంరక్షణలో పురోగతిని చర్చించింది.

రైల్ డెర్మ్ కాన్ - 2025 నిర్వాహక కమిటీ సభ్యులు, చైర్మన్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎన్. రమేష్‌బీ శాస్త్రీయ కార్యదర్శి డాక్టర్ రాజా నరసింహారావుబీ ఆర్థిక కార్యదర్శి డాక్టర్ నారాయణస్వామిబీ చీఫ్ స్టాఫ్ సర్జన్- %ఱ%సెంట్రల్ హాస్పిటల్, లల్లగూడ %ద% ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు డాక్టర్ ఎన్.వి.బి.కె సాయిబీ చీఫ్ స్టాఫ్ సర్జన్-%××%//సెంట్రల్ హాస్పిటల్, లల్లగూడ %ద% ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు డాక్టర్ కృష్ణవేణి ఎన్‌బీ చీఫ్ హెల్త్ డైరెక్టర్/ దక్షిణ మధ్య రైల్వే %ద% ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు డాక్టర్ హెచ్.కె. చలగేరి మరియు చీఫ్ కన్సల్టెంట్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ పద్మ కూడా హాజరయ్యారు.

ఈ సందర్భంగా డాక్టర్ మాన్ సింగ్ మాట్లాడుతూ, భారతీయ రైల్వేలలోని అన్ని చర్మవ్యాధి నిపుణులు చర్మవ్యాధిపై చర్చించడానికి మరియు జ్ఞానాన్ని నవీకరించడానికి ఒకచోట చేరే అవకాశం లభించినందున ఇది భారతీయ రైల్వేలలో ఒక ముఖ్యమైన మైలురాయి అని అన్నారు. రైల్వే ఉద్యోగుల్లో ఎక్కువ మంది తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో పనిచేస్తారని, కాలుష్యం, చెడు వాతావరణానికి గురవుతారని, కాబట్టి నాణ్యమైన వైద్య చికిత్స అందించడానికి వారి ఆరోగ్యంపై దృష్టి పెట్టడం మన ప్రధాన కర్తవ్యమని, దీని కోసం ఈ రకమైన సమావేశాలు వైద్య నిపుణులకు సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు. ఆధునిక జీవనశైలిలో చర్మవ్యాధి మాత్రమే కాకుండా, కాస్మోటాలజీ కూడా ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు. లాలాగూడ లోని సెంట్రల్ హాస్పిటల్ డెర్మటాలజీ విభాగం అత్యాధునిక రోగ నిర్ధారణ మరియు అధునాతన చికిత్సా సౌకర్యాలను కలిగి ఉందని మరియు ఇది భారతీయ రైల్వేలలో అధునాతన బోధనా సౌకర్యాలను కలిగి ఉన్న ఉత్తమ ఆసుపత్రి అని ఆయన ప్రశంసించారు. హెల్త్ డైరెక్టరేట్, రైల్వే బోర్డు అన్ని జోన్లలో ఆరోగ్య సౌకర్యాల పెంపుదల కోసం ఎల్లప్పుడూ ఎదురుచూస్తుందని డిజి పేర్కొన్నారు. డెర్మటాలజీతో సహా వైద్య విభాగాన్ని బలోపేతం చేయడానికి తాజా వైద్య పరికరాలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రతిపాదనలు చేయాలని, ఇది పోస్ట్ గ్రాడ్యుయేట్/డిఎన్‌బి విద్యార్థులకు వైద్య విద్యను అందించడానికి సహాయపడుతుందని ఆయన అన్ని ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్లకు తెలియజేశారు. భారతీయ రైల్వే అంతటా 10 ఆసుపత్రులను ఏర్పాటు చేసే ప్రక్రియలో రైల్వే బోర్డు ఉందని, సెంట్రల్ హాస్పిటల్ లాలాగూడతో సహా పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్‌ను స్థాపించడానికి కేటాయించబడిందని ఆయన తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రసంగించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్, మొట్టమొదటి జాతీయ చర్మవ్యాధి నిపుణుల సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ మరియు బృందాన్ని అభినందించారు. ఈ రెండు రోజుల సమావేశం ఇండియన్ రైల్వే హెల్త్ సర్వీసెస్‌లో చర్మసంబంధమైన ఆరోగ్య సంరక్షణను మరింత మెరుగుపరచడానికి మరియు రైల్వే వైద్య నిపుణుల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడానికి సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇంద్రియాలలో ఒకటిగా ఉండటం వల్ల మన దైనందిన జీవితంలో చర్మాన్ని రక్షించడం చాలా ముఖ్యం, కాబట్టి అందరూ దానిని జాగ్రత్తగా చూసుకోవాలి అని ఆయన అన్నారు. సెంట్రల్ హాస్పిటల్‌లోని మా చర్మవ్యాధి విభాగం కార్పొరేట్ ఆసుపత్రులతో సమానంగా అధునాతన మరియు అత్యాధునిక సౌకర్యాలతో అమర్చబడి ఉండటంతో ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు ముందస్తు వైద్య సంరక్షణ అందించడంలో భారతీయ రైల్వేలు ముందంజలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ ( పి సి ఎం డి ) డాక్టర్ నిర్మలా రాజారామ్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా వైద్య విద్య అనేది జ్ఞానాన్ని సంపాదించడానికి మరియు రైల్వే రోగులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో చికిత్స చేయడానికి నిరంతర ప్రక్రియ అని ఆమె పేర్కొన్నారు. రైల్వే హాస్పిటల్, లాల్లగూడ చర్మ విభాగం నిపుణులైన వైద్యుల బృందం మరియు అధునాతన చికిత్స సౌకర్యాలతో కూడిన భారతీయ రైల్వేలలో అతిపెద్ద చర్మవ్యాధి విభాగంలో ఒకటి అని కూడా ఆమె పేర్కొన్నారు. రైల్ డెర్మ్ కాన్ - 2025 చైర్మన్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎన్. రమేష్ పరిచయ ప్రసంగం చేశారు. ఈ సదస్సును నిర్వహించడం ద్వారా తన 30 ఏళ్ల కలలను నెరవేర్చుకున్నందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. లాల్లగూడలోని సిహెచ్‌లో అందుబాటులో ఉన్న చికిత్సా సౌకర్యాలు మరియు అధ్యాపకుల గురించి ఆయన వివరించారు. సిహెచ్/లాల్లగూడలో అధునాతన చర్మవ్యాధి మరియు సౌందర్య చికిత్స పొందాలని రైల్వే లబ్ధిదారులకు ఆయన తెలియజేశారు. డెర్మటాలజీ విభాగం/సిహెచ్/లాల్లగూడ పాఠశాల పిల్లలలో మరియు జైళ్లలో చర్మ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. డాక్టర్ ఐ. శివ నాగ ప్రసాద్ ప్రసంగిస్తూ.. చర్మ ఆరోగ్యం సంపూర్ణ ఆరోగ్యం అని, మానవుని రూపం సమాజంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, కాబట్టి చర్మాన్ని రక్షించడం కూడా చాలా ముఖ్యమని, ఇది ప్రతి వ్యక్తికి తగిన గుర్తింపును ఇస్తుందని అన్నారు. కొంతమంది చర్మ సంబంధిత వ్యాధుల కారణంగా నిరాశకు గురవుతారని మరియు దానిని సరైన రీతిలో సకాలంలో నిర్వహించాలని, లేకుంటే చెడు పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# పట్టభద్రులంతా ఓటు హక్కును వినియో గించుకోవాలి





**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి**
**- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే విజయం**
**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి**

**జహీరాబాద్, ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి న్యూస్ )**

పట్టణ కేంద్రంలోని సిద్ధి హెూటల్ లో నియోజకవర్గానికి సంబంధించిన పట్టభద్రులతో కలిసి ఎన్నికల ప్రచార సమావేశం నిర్వహించడం జరిగింది. పట్టభద్రుల ఎన్నికల ప్రచార సమావేశా నికి ముఖ్య అతిథితులుగా పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే మాజీమంత్రి వర్యులు చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి, మాజీ చైర్మన్ మహ్మద్ .తన్వీర్, సిడిసి చైర్మన్ ముబీన్, నియోజకవర్గ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, పి.నర్సింహారెడ్డి, రాంలింగా రెడ్డి, మక్సూద్, కండెం.నర్సింహులు, బ్లాక్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్ మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రాడ్యుయేట్ ఓటర్లు మరియు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ఈ నేల 27న జరగనున్న కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని డా??సిద్ధం.ఉజ్వల్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానికుడని అతనికి పట్టభద్రులంతా మద్దతు ఇచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. ఇతరులకు ఓటు వేసి తమ ఓటును వృధా చేసుకోవద్దని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో గొప్ప సంక్షేమ పథకాలను అందజేసి రాష్ట్ర ప్రజలందరికీ తోడుగా ఉంటుందని రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను అమలు పరుస్తూ పేదలకు మేలు చేకూరుస్తుందని సిద్దం ఉజ్వల్ రెడ్డి  తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నంబర్ 2 లో గల అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి పట్టభద్రు లందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అలాగే నరేందర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా తెలిపారు.

## చందానగర్ సర్కిల్ -21జీహెచ్ఎంసీ లో ట్రేడ్ లైసెన్స్ ల విభాగంతో సమీక్ష సమావేశం

**- డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి**




**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**

వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్స్ ల కోసం ఆన్లైన్ అప్లికేషన్ ద్వారా చేసుకోవాలని జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ -21 డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.డిప్యూటీ కమీషనర్  పి. మోహన్ రెడ్డి అధ్యక్షతన ట్రేడ్ లైసెన్స్ విభాగం తొ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ... వ్యాపారు లందరూ వెంటనే ప్రొవిజనల్ ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికేట్ పొందడం కోసం ఆన్‌లైన్ చెల్లింపు చేయడం ద్వారా ట్రేడ్ లైసెన్స్ పొందే అవకాశాన్ని పొందాలని జిహెచ్ఎంసి వెబ్సైట్ www.ghmc.gov.in/ మీ-సేవా కేంద్రాలు ద్వారా పునరుద్ధరించుకోవాలని, ఇప్పటి వరకు ట్రేడ్ లైసెన్స్ పొందని వ్యాపారులు తాజాగా ట్రేడ్ లైసెన్స్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అలా చేయడంలో విఫలమైతే షెడ్యూల్ ప్రకారం జరిమానాలు విధించబడతాయి. మరింత సమాచారం కోసం జిహెచ్ఎంసి వెబ్‌సైట్ www.ghmc.gov.in నుండి పొందవచ్చునని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ట్రేడ్ లైసెన్స్ డిసెంబర్ 31, 2024తో ముగిసిందని గుర్తు చేశారు.ఈ క్రమంలో కొత్తగా జనవరి 31, 2025లోపు ఆయా వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోలేని వారు అదనపు రుసుము చెల్లించి రెన్యూవల్ చేసుకోవాల్సిందని సూచించారు. చెల్లింపు తర్వాత ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికేట్ జారీ చేయబడుతుందని అన్నారు. ఇది జనవరి 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు చెల్లుబాటు అవుతుందని తెలిపారు.రహదారి కొలతల ఆధారంగా ట్రేడ్ లైసెన్స్ ఫీజులు నిర్ణయించబడతాయి: 20 అడుగుల సింగిల్ లేన్‌లకు చదరపు అడుగులకు 3రూపాయలు పర్ స్క్వేర్ ఫీట్, డబుల్ లేన్‌లకు చదరపు అడుగులకు 4రూపాయలు పర్ స్క్వేర్ ఫీట్, 30 అడుగుల రోడ్లకు చదరపు అడుగులకు 4 రూపాయలు పర్ స్క్వేర్ ఫీట్, 30 అడుగుల కంటే ఎక్కువ వెడల్పు ఉన్న రోడ్లకు చదరపు అడుగులకు 6 రూపాయలు పర్ స్క్వేర్ ఫీట్, అదనంగాపచ్చదనం ఛార్జీలు తప్పనిసరి అని తెలిపారు.చందానగర్ సర్కిల్ పరిధిలోని అన్ని హెూటళ్లపై  తనిఖీలు నిర్వహించి ఆహార కల్తీని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని, హెూటల్లు మరియు తినుబండారాలను క్రమం తప్పకుండ తనిఖీలు నిర్వహించాలని  మరియు అన్ని వ్యాపార సముదయాల ట్రేడ్ లైసెన్స్ లను తనిఖీ చేయాలనీ డిప్యూటీ కమీషనర్ లైసెన్స్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీసర్ ను ఆదేశించారు.ఈ సమావేశంలో డాక్టర్. కె. ఎస్. రవి, కృష్ణ అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీసర్,నరేందర్ సీనియర్ అసిస్టెంట్ ఎస్ ఆర్ పి లు పాల్గొన్నారు.

## శ్రీ స్వర్ణ పోచమ్మ ఎల్లమ్మ మల్లన్న దేవాలయ ప్రారంభోత్సవం




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

శ్రీ స్వర్ణ పోచమ్మ ఎల్లమ్మ మల్లన్న దేవాలయ ప్రారంభోత్సవం 23 ఫిబ్రవరి ఉదయం 7 గంటల 55 నిమిషాలకు సుముహూర్తాన ప్రారంభం కానున్నదని ఆలయ చైర్మన్ కప్పెర కృష్ణారావు వైస్ చైర్మన్ సుందరగిరి విజయ్ కుమార్ మాట్లాడుతూ సరూర్నగర్ చెరుకు తోట కాలనీలో పోచమ్మ బస్తి వద్ద నిర్మించబడుతున్న ఈ ఆలయం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని కోరిన కోరికలు నెరవేరు తాయని దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా వారు అన్నారు దేశం సుభిక్షంగా ఉండాలని సకల పంటలు పండి అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ ముక్కోటి దేవతలను శరణు వేడుతూ అంతా మంచి జరగాలని ఈ సందర్భంగా అన్నారు

## పాడుపడ్డ బావిని సొంత నిధులతో శుభ్రం చేయించిన దాత్రినాత్ గౌడ్



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**

ప్రస్తుత హఫీజ్ పేట్ డివిజన్ లోని జనప్రియ నగర్ లో ఉన్నగతంలో మామిడిబావిగా చాలా ప్రసిద్ధి గాంచినది. దీనికి హఫీజ్ పేట్ గ్రామ స్థానికుల పూర్వికులు నిర్మించడం జరిగింది..కేవలం హఫీజ్ పేట్ కే కాకుండా చుట్టుప్రక్కల ఉన్న గ్రామ ప్రజల త్రాగునీరు ఇతర గృహ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడింది.. అయితే కాలక్రమేణా చుట్టుపక్కల అపార్ట్మెంట్లు నిర్మించి జనాభా పెరిగిపోవడం, బోర్ లు వేయించడంతో దాదాపు 20 సంవత్సరాలనుండి ఈ బావిలోని నీటిని వాడుకోవడం మానేశారు... అందువల్ల ఆ బావిలో చెత్త చెదారం వేయడంతో నీరంతా మురుగు నీరుగా మారి, పిచ్చి మొక్కలు పెరిగి చాలా అధ్వాన్నంగా తయారయ్యింది... అయితే ఈ మధ్య కొంతమంది స్థానికులు దీనిని శుద్ధి చేస్తే మన అవసరాలకు పనికివస్తుందని గుర్తించి స్థానిక హఫీజ్ పేట్ యువ నాయకులు నిమ్మల దాత్రీనాథ్ గౌడ్ ని కలిసి ఈ బావి గురించి తెలియజేసి వీలైనంత త్వరగా ఈ బావిలోని చెత్తను తొలగించి, నీటిని శుభ్రం చేపించే ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు... దానికి దాత్రీనాథ్ వెంటనే స్పందించి తన స్వంత నిధులు వెచ్చించి త్వరిత్తగాతిన పనులను పూర్తిచేసారు.

## శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ లో ఫుడ్ ఫెస్ట్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి )**

వచ్చిన మొత్తాన్ని ఎస్ పి ఆర్ చిల్డ్రన్ వెల్ఫేర్ ఫండ్‌లో జమ చేసి ,దీని ద్వారా అవసరంలో ఉన్న ఎంతో మంది చిన్నారులకు సహాయ పడగలమని తెలియజేసిన. శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి జరిగిన ఫుడ్ ఫెస్ట్ ని జయప్రదం చేసినందుకు మీ అందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు. అంతేకాకుండా ఈ కార్యక్రమం ద్వారా భావి వ్యవస్థాపకులను తయారుచేయడం లో శ్రీ ఎస్ పి ఆర్ పాఠశాల యాజమాన్యం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తుందని ఛైర్మన్ శ్రీ సొంటి రెడ్డి పున్నా రెడ్డి అన్నారు. అంతే కాకుండా ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఈ రోజు ప్రారంభించిన చిల్డ్రన్ వెల్ఫేర్ ఫండ్ లో జమ చేసి ,దీని ద్వారా అవసరం లో ఉన్న ఎంతో మంది చిన్నారులకు సహాయపడగలమని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీ వంతు కృషి సహాయ సహకారాలు అందించిన మా ప్రియతమ తల్లిదండ్రులకు మా హృదయ పూర్వక ధన్యవాదాల.

## టీసీసీ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ కు యునెస్కో ఘన సన్మానం



**ముషీరాబాద్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :**

40 సం.లుగా సమాజ సేవలో చేస్తున్న సేవలో ఉన్న డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్‌ను నేటి యువత విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని అంతర్జా అంతర్జాతీయ సంస్థ యునెస్కో క్లబ్స్ ఇన్ సౌత్ ఇండియా రీజినల్ కో-ఆర్డినేటర్ రామనాథం పరమేశ్వరరావు అన్నారు. ఈ మేరకు శనివారం పరమేశ్వర ఆధ్వర్యంలో డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఇటీవల యూనివర్సిటీ ఆఫ్ నాట్ ఎక్సెస్ అమెరికా నుండి అవార్డు పొందిన సందర్భంగా ఆయనను అభినందించారు. గత నాలుగు శతాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణ, శాంతి, మత సామరస్యం, పొగాకు వ్యతిరేకం, ధూమపానం, మాదక ద్రవ్యాలపై జాగృతి వివరాలు, గుండె, క్షయ, కిడ్నీ, క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన ఉచిత శిబిరాలతో పాటు విద్యార్థి యువజన సంక్షేమ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నందుకు సన్మానించామని అన్నారు. డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ప్రస్తుతం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ సేవలందిస్తూ, కేంద్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్య మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులచే ఎన్నో అవార్డులు అందు కున్నారు.

# కార్పోరేట్ సంస్థల సేవలో తరించేందుకే కేంద్ర బడ్జెట్

**- కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై మండిపడ్డ పాలమాకుల జంగయ్య**




**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల సంక్షేమం కోసం కాదని పేదల పొట్ట కొట్టి కార్పొరేట్ సంస్థల ఆస్తులను100 రెట్లు రెట్టింపు చేసేందుకే అని,కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య కేంద్ర బడ్జెట్ పై మండిపడ్డారు.సిపిఐ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం కార్యదర్శి దత్తు నాయక్ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశాన్ని తుక్కుగూడలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఆయన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు తో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్ వ్యవసాయ రంగానికి మొండి చేయిచూపించిందని వృత్తిదారులను దళిత గిరిజన శ్రామిక వర్గానికి మొండి చేయి చూపిందని గతంలో ఏనాడూ లేని విధంగాకార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచి పెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఆయన మండిపడ్డారు. సిపిఐ 100 సంవత్సరాలు శతాబ్ది ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని ఈ కార్యక్రమాలలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న ఏనాడు అధికారంలో లేకపోయినా పదవులు రాకపోయినా నమ్మిన సిద్ధాంతం కోసం ఎత్తిన ఎర్రజెండా వదలకుండా వందేళ్లుగా కష్టపడుతున్న కమ్యూనిస్టు యోధులకు నాయకులకు శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఘనంగా వారిని సన్మానం చేయాలని ఆయనవిజ్ఞప్తి చేశారు. దోపిడి వర్గాల కోటలను బద్దలు కొట్టే విధంగా కమ్యూనిస్టుల పోరాటాలు ఉండాలని కార్మిక రాజ్య స్థాపన కోసం ప్రతి కష్టజీవి ఎర్రజెండా చేతబట్టి పోరాటం నిర్వహించాలని ఆయన అన్నారు. ఎర్రజెండా లేకపోతే దోపిడిదారులు దగా కోరులు కార్పొరేట్ సంస్థలు పేదలను మరింత పీడించి దోచుకునేవారని ఎర్రజెండా వచ్చిన తర్వాత దోపిడీ కొంత మేరకు అడ్డుకోగలిగామని అయినా వారి దోపిడీకి అంతే లేకుండా పోయిందని ఆయన అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తుక్కుగూడలో జిల్లాస్థాయి సెమినార్ మార్చి 11న నిర్వహిస్తున్నామని ఈ సెమినార్ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రముఖ జర్నలిస్టు విశ్లేషకుడు పాశం యాదగిరి పాల్గొంటారని ఆయన తెలిపారు.అనంతరం ఆందోజు రవీంద్ర చారి,పానుగంటి పర్వతాలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సమావేశంలో బాలాపూర్ మండల కార్యదర్శి ఎం.చంద్రశేఖర్ రెడ్డి, కందుకూరు మండల కె.రాజు.మండల నాయకులు దేవేందర్ గౌడ్,సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు దార్ల.రామబ్రహ్మాచారి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# గోకుల్ ప్లాట్స్ లో సిసి రోడ్లను పరిశీలించిన పిఎసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**

మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ లో రూ. 48.50 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ శనివారం గోకుల్ ప్లాట్స్ కాలనీ లో 48 లక్షల 50 వేల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించు కోవడం చాల సంతోషకరం విషయం అని, గోకుల్ ప్లాట్స్ కాలనీ దశ దిశ ను మార్చామని, పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేస్తామని, కాలనీ లో జరుగుతున్న రోడ్డు పనులను స్వయంగా అక్కడే ఉండి నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా మాదాపూర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని,ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని పిఎసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని పీఏసీ చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది.నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని పిఎసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సాంబశివరావు, గుమ్మడి శ్రీనివాస్, సాంబయ్య, పూర్ణ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ సర్టిఫికెట్స్ తో ఉద్యోగుల చేరి ఉద్యోగం చేస్తున్న నకిలీ ఉద్యోగులు

**-ఇలాంటివి వేరే రాష్ట్రాల్లో జరుగుతూ ఉండేది కానీ తెలంగాణ రాష్ట్రంలో జోగులంబ గద్వాల జిల్లాలో నకిలీ ఉద్యోగులు**

**-నకిలీ సర్టిఫికెట్లను పొందడానికి సహకరించిన పేరు మాల నాగరాజు**

**-పెరుమల నాగరాజును రిమాండ్ పంపించిన డి.ఎస్.పి మొగులయ్య**

**గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి22:**

జోగులాంబ గద్వాల జిల్లాలో గద్వాల తాలూకాలో నకిలీ సర్టిఫికెట్ల ద్వారా నకిలీ ఉద్యోగాలు చేస్తున్న ఉద్యోగులు వ్యవసాయ శాఖ ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించిన వ్యక్తి అరెస్ట్. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ఘాజీ పోరీ, హండి విశ్వవిద్యాలయలనుండి నకిలీ సర్టిఫికెట్స్ ను ఉపయోగించి వ్యవసాయ శాఖ గద్వాల్ తాలూకాలో ఐదు సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించిన కట్రావత్ నరేష్ ,నకిలీ సర్టిఫికెట్స్‌ను పొందడానికి సహకరించిన పెరుమల నాగరాజ్ ను అరెస్ట్ చేసినట్లు వెల్లడించిన గద్వాల్ డి.ఎస్పీ వై.మోగిలయ్య, సి.ఐ టంగుటూరి శ్రీనివాస్లు, ఎస్.ఐ. కళ్యాణ్ రావ్..

# అర్ధరాత్రి మూసి ఉన్న ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి రిమాండ్: సిఐ శివ శంకర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 22:**

నారాయణపేట జిల్లా దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉల్లిగుండం గ్రామంలో చంద్రమోల్ల వెంకటప్ప అనే వ్యక్తి తేది:10.02.2025 నాడు మన్యంకొండ జాతర వెళ్ళగా 13.02.2025 నాడు తెల్లవారు జమున తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న వస్తువులు చిందరవందరుగా పడి ఉన్నాయని అంతేగాక ఇంట్లోని బీరువా తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న మ్యాట్నీలు, ఒక బ్రాస్లెట్ మరియు చెవి దిద్దులు మూడు బంగారు వస్తువులు అందాజా ఒక తులం ఉంటాయని, ఒక లక్ష రూపాయలు డబ్బు పోయాయని వెంటనే దామరగిద్ద పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా దామరగిద్ద ఎస్సై రాజుగారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా 13.02.2025 నాడు అర్ధరాత్రి కుక్కలు బాగా మోరుగుతుండగా ఇంటి పక్కల తమ్ముడు వరుసైన చంద్రుల్ల గోవింద్ బయటికి వెళ్లి చూడగా ఎవరో మనుషులు అరుస్తున్న శబ్దాలు రాగా ఒక వ్యక్తి పరిగెత్తుకుంటూ వెళ్లడం జరిగిందని అయితే అరుస్తున్న వ్యక్తి చింతమల్ల నర్సమ్మ దగ్గరికి వెళ్లి అడగగా ఆమె టాయిలెట్ కోసం బయటకు రాగా గుర్తు తెలియని వ్యక్తి తన ఇంటి తలుపుల దగ్గరకు రావడం చూసానని అది చూసి అరవడంతో అతను పారిపోయాడని వెంటనే ఇంటి పక్కల వాళ్ళు మరియు మరికొందరు కలిసి వెళ్లి చూడగా ఆ గుర్తుతెలియని వ్యక్తి ఒక బైకు దగ్గరికి పరిగెత్తుకుంటూ వస్తున్నాడని అక్కడ అందర్నీ చూసి బైకు వదిలి ఆ వ్యక్తి పారిపోయాడని బైక్ నంబర్ KA 32 HA 7310 పల్సర్ బైక్ ఉంది ఆ నెంబర్ ఆధారంగా అడ్రెస్ వివరాలు తెలుసుకొని వెళ్లగా శ్రీను అనే వ్యక్తి తన దగ్గర వేరే ఊరికి వెళ్ళొస్తానని నా బైక్ తీసుకొని వెళ్ళాడు బైకు



సంబంధించిన వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు నిందితుడి పేరు బైరం కొండ శ్రీను అలియాస్ శ్రీనివాసులు, సాయప్ప వయసు 23 సంవత్సరాలు కూలి పని చేస్తుండేవారు, సిలర్ కోటె గ్రామం, సెడం తాలూకా, కలబుర్గి కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి గా గుర్తించి అక్కడ వెళ్లి విచారించి నిందితుని పట్టుకొగా అతను ఇంతకుముందు కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులో రిమాండ్ చేయడం జరిగిందని అతను మళ్లీ దామరగిద్ద లోని ఉల్లి గుండం గ్రామంలో దొంగతనానికి పాల్పడడని, అతడు పాత నేరస్తుడుగా గుర్తించి అతని వద్ద నుండి మ్యాట్నీలు,గోల్డ్ చెవి కమ్మలు మొత్తం 5.9 గ్రామాల బంగారాన్ని, 60 వేల రూపాయలు రికవరీ చేసి నిందితుని ఈరోజు రిమాండ్ చేయడం జరిగిందని నారాయణపేట సీఐ శివ శంకర్ గారు తెలిపారు.కేసులో నిందితుని పట్టుకోవడంలో బాగా పనిచేసిన ఎస్ఐ రాజు, క్రైమ్ టీం రాము,ఆంజనేయులు, లింగమూర్తి లను సిఐ అభినందించడం జరిగింది.

---

## నకిలీ సర్టిఫికెట్ల ద్వారా ఉద్యోగంలో చేరి ఉద్యోగాలు చేస్తున్న నకిలీ ఉద్యోగులు

-తీగ లాగితే డొంక కదిలినట్టు ఒక్కొక్కరు వ్యవహారం బయటకి

-నకిలీ పత్రాల ద్వారా ఘరానా మోసం

-ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన డి ఎస్పీ

-ఇలాంటివి వేరే రాష్ట్రాలు జరుగుతూ ఉండేది తెలంగాణ రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలో కలకాలం

**గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి22:**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గద్వాల వ్యవసాయ శాఖలో నకిలీ ధ్రువపత్రాల పొంది ఉద్యోగాలు పొందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించిన గద్వాల డిఎస్పి మొగులయ్య వారి పోలీసు బృందం, డిఎస్పి తెలిపిన వివరాల ప్రకారం గత 2017సంవత్సరంలో మల్దకల్ మండల కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్నటు వంటి నరేష్ కుమార్ నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగంలో చేరిన తర్వాత తన ప్రవర్తనను బట్టి వ్యవహారం బయటపడింది వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ ఫిర్యాదు మేరకు తీగ లాగితే డొంక కదిలన్నట్లు ఒక్కొక్కరు నకిలీ ధ్రువపత్రాలు పొందిన నిందితులు వెలుగులోకి వచ్చారు.అదే కోనములో పెరుమాల నాగరాజు ధ్రువపత్రాలు పొంది ఉండటం ఉద్యోగం లేక పోవడం మధ్యవర్తిగా ఉండే బాలకృష్ణ బయటపడటం అతను పరారీలో



ఉండటంతో పూర్తి సమాచారం బయటకు రాలేదని త్వరలోనే పూర్తి సమాచారం వెల్లడిస్తామని డిఎస్పి మొగులయ్య మీడియా మీడియా ముందు తెలపడం జరిగింది. ఏఈఓ నరేష్ కుమార్,నాగరాజులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించగా ఒక్కొక్క ధ్రువపత్రనికి 90 వేల నుండి 1,20,000 వేల రూ.పెట్టి నిందితులు కొనుగోలు చేసినట్లు డి.ఎస్.పి మొగులయ్య మీడియా ముందు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ లోని, పరిదాపూర్, హాజీపూర్ యూనివర్సిటీ నుండి అగ్రికల్చర్ డిప్లమా పట్టాలు పొందినట్లు నిర్ధారణకు రావడం జరిగిందని విచారణ అనంతరం పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని మరియు ఇలాంటివి ఇంకా వేరే డిపార్ట్మెంట్లో ఉన్నట్లయితే అవన్నీ కూడా బయట తీసే ప్రయత్నాలు చేస్తామని గద్వాల డిఎస్పి మొగిలయ్య తెలిపారు.

---

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్
- మున్సిపల్ కమీషనర్ వినతి పత్రం అందజేసిన కార్మికులు

**చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):**



మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ. మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని కోరారు. గుర్తింపు కార్డులు, యూనిఫార్మ్, సబ్బులు, నూనెలు, గ్లౌజులు,షూస్ ఈఎస్ఐ, పిఎఫ్,ప్రమాద బీమా తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కమిషనర్ అందజేశామన్నారు. కమిషనర్ స్పందిస్తూ. కార్మికులకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని వార్డుల కార్మికులు పాల్గొన్నారు.

---

## రేనివాట్ల గ్రామ వ్యక్తి అదృశ్యం

- మద్దూర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి22:**



నారాయణపేట జిల్లా మద్దూరు మండలం రేనివాట్ల గ్రామానికి చెందిన సిరిగని రాములు వయసు 50 సంవత్సరాలు గత నాలుగు రోజుల నుంచి మతిస్థిమితం సరిగ లేక పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ తేదీ 20.2.2025 నాడు తెల్లవారు జామున నాలుగు గంటలకు ఇంటి నుంచి గట్టిగా అరుస్తూ బయటకి పరిగెత్తుకుని వెళ్లిపోయినాడు. తిరిగి ఇంటికి రాలేదు చుట్టుపక్కల బంధువుల దగ్గర వెతికిన ఆచూకీ లభించలేదు. సిరిగని రాములకు ఐదుగురు సంతానం కలరు. భార్య సిరిగని నర్సమ్మ యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. ఈ వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే మద్దూరు పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## నిడ్జింత గ్రామ వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి22:**



నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల పరిదిలోని నిడ్జింత గ్రామానికి చెందిన కోట్ల హజ్జా మియా 20 వ తేది గురు వారం రోజు ఇంటి నుండి బయట కు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. ఆయనకు గత నాలుగు సంవత్సరా ల నుండి కొంచెం మతి స్థిమితం సరిగ్గా లేని కారణంగా ఇంటి నుండి బయటకు వెళ్లి పోయాడు. గత రెండు రోజుల నుండి తెలిసిన బందువుల దగ్గర,పరిసర గ్రామాల్లో వెతికినా ఆచూకిదొరకలేదని శనివారం మద్దూరు పోలీస్ స్టేషన్లో అదృశ్యమైన హజ్జమియా కుమారుడు షేక్ మహబూబ్ పాషా పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఆచూకీ కోసం దర్యాప్తు మొదలు పెడతామని మద్దూరు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## జడ్చర్లలో అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారని జడ్చర్ల పురపాలక కమిషనర్ పై సిడిఎంఏ డైరెక్టర్ కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్

**జడ్చర్ల : ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)**



జడ్చర్ల మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు పుర పాలిక కమిషనర్ సహకరిస్తు న్నారని ఈ అంశంపై అనేకమార్లు ఫిర్యాదు చేసిన కమిషనర్ స్పందించడం లేదని ఘటనపై విచారణ చేపట్టి అక్రమ నిర్మాణా లను అడ్డుకోవాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్ ఆలూరి శశి కిరణ్ హైదరాబాద్ సిడిఎంఏ డైరెక్టర్ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శశికిరణ్ మాట్లాడుతూ జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో నిబంధనలు విరుద్ధంగా పనులు కొనసాగు తున్నాయని, వాటి పై దృష్టి కేంద్రీ కరించాల్సిన కమిషనర్ బాధ్య తారహితంగా వ్యవహరి స్తున్నారని, విధులు నిర్వహించడంలో పూర్తిగా విఫలం అయ్యారని ఉన్నతాధి కారులు స్పందించి కమిషనర్ లక్ష్మారెడ్డి పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సిడిఎంఏ డైరెక్టర్ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదు తోనైనా ఉన్నతాధికారులు స్పందించి జడ్చర్ల లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకొని మున్సిపాలిటీ ఆదా యానికి గండి పడకుండా చూడాలని ఆయన కోరారు.

## చికెన్ పై ఎలాంటి అపోహాలు వద్దు

- కల్వకుర్తిలో వెంకాబ్ కీర్తి పౌల్ట్రీ ఆధ్వర్యంలో చికన్ సమ్మేళన



కల్వకుర్తి ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):

చికెన్ పై ఎలాంటి అపోహాలు వద్దని వెంకాబ్ కీర్తి పౌల్ట్రీ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో చికెన్ సమ్మేళన నిర్వహించారు. ఈ సందర్భంగా పౌల్ట్రీస్ యజమానులు మాట్లాడుతూ చికెన్ తింటే అనేక రోగాలు వస్తున్నాయని దుష్ప్రచారం చేస్తున్నారు అలాంటిది ఏమీ లేదని కోళ్లకు ఎలాంటి రోగాలు లేవని కోళ్లు ఆరోగ్యంగా ఉన్నాయని వారు తెలిపారు. ఈరోజు కల్వకుర్తి పట్టణంలోని చికెన్ సమ్మేళన ఏర్పాటు చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యజమానిలు తలసాని కృష్ణారెడ్డి, శ్రీధర్ రావు, నాసిర్ ఇంతియాజ్, పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యంతో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలి




అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తార కన్వెన్షన్ హాల్లో శనివారం నాడు అవంతి గ్రూప్ విద్యాసంస్థ నాలుగు కళాశాలకు చెందిన విద్యార్థులతో సమన్వై హెచ్ ఆర్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఐటి భువనేశ్వరి మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజ్ కుమార్ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కార్పొరేట్ ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకు నేందుకు ఎలాంటి అవకాశాలు ఉంటాయో వాటికోసం విద్యార్థులు ఎలాంటి శిక్షణ తీసుకొని ముందుకు వెళ్లాలి అనే అంశం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంజనీరింగ్ పూర్తి చేసి జీవితంలో స్థిరపడేందుకు మంచి ఉద్యోగం అవసరమని, ఉద్యోగ అవకాశాల పై విద్యార్థులకు కనీస అవగాహన లేకపోవడంతో మంచిఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోలేకపోతున్నారని అందుకు కావలసినన్ని అవకాశాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఇంకుబేషన్ సెంటర్ సలహాదారులు ప్రొఫెసర్ హరినారాయణ, టిసిఎస్ హెచ్ జనరల్ మేనేజర్ శ్రీకాంత్, సూర్యగ్రూప్ సెయింట్ ఇన్ఫోటెక్ సీనియర్ మేనేజర్ శ్రీమతి సోనియా శ్రీకాంత్, ఇన్ఫోసిస్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, విప్రో సంస్థ గ్లోబల్ కాంపిటెన్సీ హెడ్ జి పవన్,వర్క్ స్టాఫ్ డైరెక్టర్ ప్రతాప్, టెక్ మహేంద్ర ట్రైనింగ్ అధిపతి శ్రీ సిద్ధిక్ అహ్మద్, బయోలాజికల్ ఈ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, అవంతి గ్రూపు కళాశాలల డైరెక్టర్ డాక్టర్ జయప్రద, అవంతి నాలుగు కళాశాల ప్రిన్సిపాల్,అవంతి గ్రూప్ క్యాంపస్ ఇంచార్జి బోసు బాబు, అవంతి గ్రూప్ కళాశాల పిఆర్ఓ శ్రీనివాస్,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## రాబోయే వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):

రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా జిల్లా వ్యాప్తంగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు.శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో మండలాల వారీగా త్రాగునీటి సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయితీలో, మున్సిపల్ పరిధిలో నీటి సరఫరాను మెరుగు పరిచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా నీటి కొరత ఏర్పడినట్లయితే, ఎంతక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నిరంతరం త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా ప్రభావితంగా కొనసాగేలా బల్క్ వాటర్ సప్లై,ఓ.హెచ్.ఎస్.ఆర్,సింగిల్ ఫేజ్ చేతిపంపులు,ప్రైవేట్ బోర్ వెల్స్, ట్యాంకర్లు వంటి అన్ని మార్గాలను సమర్థవంతంగా ఉపయోగించు కోవాలని ఆదేశించారు. అదనంగా వ్యవసాయ బోర్ వెల్స్‌ను కూడా బ్యాకప్ ప్రణాళికగా సిద్ధం చేయాలని పేర్కొన్నారు.పీడబ్ల్యూఎస్ మోటార్లు, పైప్‌లైన్లు పూర్తిగా పరిశీలించి,15 రోజుల్లోగా అన్ని మరమ్మత్తులను పూర్తి చేయాలని ఆదేశించారు.త్రాగునీటి మొత్తం డిమాండ్,సరఫరా సమతుల్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.బల్క్ వాటర్ సప్లై పద్ధతిగా సాగేలా గ్రిడ్ ఇంజినీర్లు సమర్థంగా పనిచేయాలని



ఆదేశించారు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈలు పరస్పర సమన్వయంతో నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు గ్రామాలకు పర్యటనలు నిర్వహించి, నీటి వసతులు, మౌలిక సదుపాయాలు, నీటి నాణ్యత, శుద్ధి (క్లోరినేషన్), రిజిస్టర్లు పరిశీలించాలన్నారు. క్షేత్ర స్థాయిలో స్వయంగా గ్రామాల్లో పర్యటించి నీటి సరఫరా పరిస్థితిని పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,మిషన్ భగీరథ ఎస్.ఈ వెంకటరమణ, ఈ.ఈ గ్రిడ్ పరమేశ్వరి, ఈ.ఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు, మిషన్ భగీరథ డీఈ,ఏఈలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో కాపు మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు

-మార్చి చివరి వారంలో హైదరాబాదులో భారీ మున్నూరుకాపుల ఆత్మ గౌరవ సభ.

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్రంలో కాపులు మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి సమిష్టిగా తమ హక్కులు సాధించుకోవాలని నిర్ణయించారు. శనివారం మియాపూర్ లోని సత్య భారతి కన్వెన్షన్ నందు కాపు మున్నూరు కాపు ప్రతినిధుల సమావేశం జరిగింది. రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం జరిగింది. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్, రాష్ట్ర కాపు జేఏసీ ప్రధాన కార్యదర్శి రంగిశెట్టి మంగబాబు, మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 5000 కోట్ల రూపాయల నిధులతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో కుల గణనలో మున్నూరు కాపు లకు జరిగిన అన్యాయంపై సమిష్టిగా పోరాటం చేయాలని నిర్ణయించి మార్చి చివరి వారంలో ఆత్మగౌరవ సభను హైదరాబాదులో నిర్వహించాలని, కాపులకు మున్నూరు కాపులకు రాజకీయంగా గాని సామాజికంగా గాని ఏ విధమైన ఇబ్బంది జరిగిన సమైక్యంగా ఎదుర్కొనేందుకు ముందుకు వెళ్లాలని ఈ మూడు అంశాలపై సమావేశంలో తీర్మానించారు. దీనికోసం ఐక్యవేదికను ఒకటి ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన రాజ్యసభ సభ్యులు మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర, భారతీయ జనతా పార్టీ రాజ్యసభ



సభ్యులు కోవా లక్ష్మణ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, తమిళనాడు ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రామ్మోహన్రావు ఐఏఎస్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల పట్ల అధికార ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంబిస్తూ బీసీలను అందులో మున్నూరు కాపులను మరి తక్కువ చూపించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపుల శక్తి నిరూపణకు సమయం అసనమైందని అన్నారు. ఈ కార్యక్రమం లో ముత్యాల రామదాస్, లక్ష్మీకాంతం ఐఏఎస్ , టిఎస్పిఎస్సి విటల్ ,తెలంగాణ విటల్ , మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి పద్మ,హైదరాబాద్ జిల్లా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు మహేందర్ కుమార్ పటేల్, మున్నూరు కాపు సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపట్ల మురళి,కోఆర్డినేటర్ దాదె వెంకట్, మున్నూరు కాపు పెద్దలు మీసాల చంద్రయ్య, అరవ రామకృష్ణ,మరికలపోతు సుధీర్, సమ్మెట ప్రసాద్, బండి పద్మ, ప్రసాద్,పెన్ టీంమెంటర్స్ డాక్టర్ పి ఎల్ ఎన్ పటేల్,బేటి శ్రీధర్, ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు బాలా శ్రీనివాస పటేల్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నేతిమంగమ్మ పర్సా పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డిఆర్ఎఫ్ అధికారులతో సమావేశం పాల్గొన్న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ,నల్గొండ జిల్లా కలెక్టర్.. ఎస్పీలు

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా దోమల పెంట సమీపంలో ఎస్ఎల్బీసీ సొరంగం లోపల లీకేజీ పనులు నిర్వహిస్తుండగా శనివారం సొరంగం మూడు మీటర్ల మేర కూలిపోవడం ద్వారా కొంతమందికి గాయాలయ్యాయి కొంతమంది సొరంగంలోపల చిక్కుకున్న సంఘటన చోటుచేసుకుంది, ఇదిలా ఉండగా రెండు జిల్లాల కలెక్టర్లు బాదావత్ సంతోష్, త్రిపాఠి రెండు జిల్లాల ఎస్పీలు ఎన్డిఆర్ఎఫ్ అధికారులతో సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సహాయక చర్యలు చేపట్టి సొరంగం లోపల చిక్కుకున్న వారికి సురక్షితంగా తీసుకువచ్చే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు వారు మీడియా సమావేశంలో వెల్లడించారు. సొరంగం లోపల ఇంజనీర్లతో పాటు టీబీఎం మిషన్ ఆపరేటర్లు కొంతమంది వర్కర్స్ ఉన్నారని, వారిని సురక్షితంగా తీసుకువస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు



# ఎస్ఎల్బీసీ సొరంగం వద్ద ప్రమాదం



- మరమ్మత్తులు చేస్తుండగా కూలిన సొరంగం
- క్షతగాత్రులకు ఆసుపత్రికి తరలింపు
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- ఘటన స్థలికి చేరుకున్న మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు
- సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశాలు
- సంఘటనకు సంబంధించి మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమల పెంట ఎస్ఎల్బిసి సొరంగం లోపల టిబిఎం టన్నల్ బోర్ మెషిన్ పనుల్లో భాగంగా శనివారం సొరంగం లోపల లీకేజీ మరమ్మత్తులు చేస్తుండగా మూడు మీటర్ల మేరా సొరంగం కూలిపోయిన సంఘటన చోటు చేసుకున్నది. విషయం తెలుసుకున్న భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పర్యాటక శాఖ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎస్ ఎస్ఎల్బీసీ సొరంగం సంఘటన ప్రాంతానికి చేరుకొని, సందర్శించి ఉన్నత అధికారులతో ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. క్షత గాత్రులను ఆస్పత్రి వద్ద పరామర్శించారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనులు



నిర్వహిస్తున్న జయ ప్రకాష్ కంపెనీ అధికారులతో చర్చించి, పూర్తి వివరాలను సేకరించారు, అనంతరం సొరంగంలో చిక్కుకున్న ఇంజనీర్ల తో పాటు టీబీఎం మిషన్ ఆపరేటర్ వర్కర్లను వేగవంతంగా సహాయక చర్యలు చేపట్టి సురక్షితంగా బయటికి తీసుకొని రావాలని రెస్క్ టీం లకు మంత్రులు ఆదేశించారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ ప్రపంచంలోనే 44 కిలోమీటర్ల మేర సొరంగం పనులు ఇక్కడ జరుగుతున్నాయని ఈ పనులను జయప్రకాష్ కంపెనీ వారితో పాటు వేరే కంపెనీ వాళ్ళు పనులు నిర్వహిస్తున్నారని మంత్రులు పేర్కొన్నారు. సొరంగం పనుల్లో భాగంగా లీకేజీ మరమ్మత్తులు చేస్తుండగా సొరంగం కూలిపోవడం దురదృష్టకరమని మంత్రులు ఆవేదన వ్యక్తపరుస్తూ దిగురాంధ్రకి లోనయ్యారు. సొరంగంలో చిక్కుకున్న వారికి సహాయక చర్యలు చేపట్టి సురక్షితంగా బయటకి తీసుకొని వస్తామని వారు వివరించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడిస్తామన్నారు. కాగా ఘటన స్థలం వద్ద సహాయక చర్యల గురించి ఆరా తీస్తూ ఘటన స్థలం వద్ద మంత్రులు పర్య వేక్షిస్తున్నారు. ఈ సహాయక చర్యలు జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ ఫైర్ సిబ్బంది ఉన్నతాధికారులు రెస్క్ టీం తదితరులు ఉన్నారు

# సామాజిక సేవా రంగాల్లో మహిళా సంఘాల పాత్ర కీలకం




- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):

సామాజిక సేవా రంగాల్లో మహిళా సంఘాల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వయం సహాయక సంఘాల బలోపేతానికై సి ఆర్ పి వ్యూహంపై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. వికారాబాద్ జిల్లాలోని దోమ, వికారాబాద్, దారుర్, మర్పల్లి, మోమినిపేట్ మండలాల్లో పలు జిల్లాలకు సంబంధించిన సి ఆర్ పి లు రెండు వారాలపాటు వివిధ గ్రామాల్లో సందర్శించి స్వయం సహాయక సంఘాల బలోపేతానికై శిక్షణలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. నిరుపేదల పేదరికం నిర్మూలనే సెర్ప్ యొక్క ప్రధాన ఉద్దేశమని, స్వయం సహాయక సంఘాలు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగు పరుచుకుంటూనే సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. సమాజంలో బాల్యవివాహాలు, విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలు పొదుపు చేయడమే కాకుండా, బ్యాంకుల నుండి పొందిన రుణాలను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మహిళా సంఘాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ గ్రామాల్లో సంఘాలను నెల



కొల్పడమే కాకుండా సమావేశాలు నిర్వహించి మూత పడిన సంఘాలు పునరుద్ధరించే విధంగా అధికారులు, సంఘాల నాయకులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఆత్మబలాన్ని పెంపొందించు కొని అవసరమైన రంగాల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించుకుంటూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఆసక్తి ఉన్న మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించుకొని పొదుపు, స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ రుణాలు, బ్యాంకులకు చెల్లించిన అప్పుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకుంటూ పుస్తక నిర్వహణను చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రుణాలు పొందిన మహిళా సంఘాలు సకాలంలో రుణాల చెల్లింపులు వైఫల్యం చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతలు తీసుకొని స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాలు సమావేశాలు నిర్వహించుకుని కార్యచరణతో ముందుకు వెళ్లేలా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. సమీక్షా సమావేశం సందర్భంగా వివిధ జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహించి గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతానికి సంబంధించి సూచించిన విషయాలను కలెక్టర్ కు తమ నివేదికల ద్వారా సిఆర్ పి లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, అదనపు డిఆర్డిఓ సరోజ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు అలవేలు, డిపిఎం వీరయ్య, గ్రామ మహిళ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- బిజెపి నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి

చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):




గ్రామాల ప్రజలు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. సందర్భం గా వైభవ్ రెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ టి ఎక్స్ ఆస్పత్రి బంజారాహిల్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. 23 వ తేదీన చేవెళ్ల మండల పరిధిలోని ఉరెళ్ల అనుబంధ గ్రామం మొండివాగు గ్రామపంచాయితీ వద్ద మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో బీపీ టెస్ట్, ఈసీజీ, షుగర్ టెస్ట్, దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఉచితంగా కళ్లజోళ్ళు మందులు అందజేస్తామని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రవాణా శాఖ మంత్రిని కలిసిన భీమ్ భరత్

- శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించిన భీమ్ భరత్



చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మినిస్టర్ క్వార్టర్స్ లోని ఆయన నివాసంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ భీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రిని శాలువతో సన్మానించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని కొమరబండ శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ చైర్మన్ సభ్యుల ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి రామ్ రెడ్డి, షాబాద్ మండల మాజీ సర్పంచ్ రవీందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, నర్సింలు, ఆలయ చైర్మన్ వెంకటయ్య, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, దామర్లపల్లి మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య, కొమ్మల బండ గ్రామ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాధవరం కాంతారావు జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన వంశి రెడ్డి

కూకట్ పల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :



కూకట్ పల్లి నియోజకవర్గం కుకట్ పల్లి బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర నాయకులు మాధవరం కాంతారావు జన్మదినం సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎన్ వంశి రెడ్డి ఆధ్వర్యంలో వివేకానంద నగర్ డివిజన్ నాయకులతో కలిసి మాధవరం కాంతారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు ఏ గోపాలరావు, భాస్కర్ గౌడ్, వై భాస్కర్ రెడ్డి నరసింహా చారి, రేపన రాజు, కే వేణు, ఎన్ కనక చంద్రం, డి రేణుక, ఎన్ మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డు కాలనీ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి

**– కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ శనివారం కెపిహెచ్బి కాలనీలో పర్యటించారు. మలేషియా టౌన్షిప్ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న స్థానిక సమస్యలు పారిశుద్ధ నిర్వహణ, వెలగని వీధిదీపాలు టౌన్ షిప్ పక్కనే ఉన్న పార్కులో సీనియర్ సిటిజన్స్ కు ప్రవేశ రుసుం వసూలు చేయడంపై కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తో కలిసి జోనల్ కార్యాలయం లో చౌహాన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. అంతకు ముందే వీరు సమస్యలను బండి రమేష్ దృష్టికి తీసు కెళ్లారు. ఆయన కాలనీ వాసులతో కలిసి పార్కును టౌన్ షిప్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ లో నెలకొన్న సమస్యలను ఆయన జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో చౌహాన్ శనివారం ఆయా ప్రాంతాలను, పార్కును పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేయను న్నట్లు ప్రకటించారు. పారిశుద్ధ్య పనులను వెంటనే ప్రారంభించారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఇన్చార్జి బండి రమేష్ కి జోనల్ కమిషనర్ చౌహాన్ కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**– కార్యవర్గ సభ్యులను అభినందించిన కార్పొరేటర్ రవీందర్ రెడ్డి**



**బాలానగర్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :**

బాలానగర్ డివిజన్ పరిధిలోని పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శనివారం కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవీందర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కె.విజయ బాబు, ప్రధాన కార్యదర్శి గిరిబాబు, కోశాధికారి జి.దినకర్ ఎన్నికోవడం పట్ల వారికి షాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఎన్వి రత్నం, క్రిస్టోఫర్, స్టాన్లీ తో పాటు సంఘం సభ్యులు డానియల్, కె.రాజు, జయ ప్రసాద్, కిషోర్, జెరమయ్య, సందీప్, ఎమ్మానుయేల్, రాజు, జయప్రసాద్ , కిషోర్, జెరిమయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో (హైదరాబాద్ సర్కిల్) చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ రాజేష్ కుమార్ సమక్షంలో దాదాపు పది కొత్త శాఖలను ప్రారంభించారు






స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీ చల్లా శ్రీనివాసులు సెట్టి ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో (హైదరాబాద్ సర్కిల్) చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ రాజేష్ కుమార్ సమక్షంలో దాదాపు పది కొత్త శాఖలను ప్రారంభించారు. శాఖలు 1. అలంపూర్ రోడ్డు 2. చిన్నంబావి 3. రాఘవేంద్ర కాలనీ (కొండాపూర్) 4. నియోపోలిస్ 5. కిష్టారెడ్డిపేట్ (పటాన్చెరు) 6. ఖాజాగూడ 7. ఉస్మాన్ నగర్ 8. కంగ్టి (నారాయణఖేడ్) 9. సుచిత్ర సర్కిల్ (క్యూ. 10. నాంపేట) ఈ కొత్త శాఖల్లో ఐదు గ్రామీణ కేంద్రాల్లో మరియు ఐదు పట్టణ కేంద్రంలో ఉన్నాయి. ఈ కొత్త బ్రాంచ్‌ల జోడింపుతో రాష్ట్రంలోని మొత్తం శాఖల సంఖ్య 1206. ఈ వ్యూహాత్మక విస్తరణ SBI యొక్క ఉనికిని మరియు కీలకమైన ప్రాంతాలలో సేవా డెలివరీని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. బ్యాంకింగ్ లేని ప్రాంతాలలో బ్యాంకింగ్‌ను సులభంగా యాక్సెస్ చేయడానికి మరియు అభివృద్ధి చెందుతున్న పట్టణ కేంద్రాలలో ప్రజల పెరుగుతున్న బ్యాంకింగ్ అవసరాలను తీర్చడానికి SBI యొక్క నిబద్ధతలో ఈ చొరవ భాగం. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసంగిస్తూ, కస్టమర్ మన విశ్వానికి కేంద్రమని, కస్టమర్–సెంట్రిసిటీ, బిజినెస్ గ్రోత్, సస్టైనబుల్ గ్రోత్, ఎంప్లాయీ–సెంట్రిసిటీ అనే నాలుగు ప్రాథమిక సూత్రాలపై దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. ఎక్కువ మంది కస్టమర్‌లను చేరుకోవడానికి మరియు అగ్రశ్రేణి బ్యాంకింగ్ సేవలను అందించడానికి SBI నిబద్ధతను శ్రీ సెట్టీ హైలైట్ చేశారు. ఈ కొత్త బ్రాంచ్‌లు ఎస్‌బీఐ తన పాదముద్రను విస్తరించడంలో మరియు తమ సేవలను విస్తృత శ్రేణి వినియోగ దారులకు అందుబాటులో ఉండేలా చేయడంలో అంకిత భావానికి నిదర్శనమని ఆయన అన్నారు. "ఇది భారతదేశం యొక్క దశాబ్దమైతే, ఇది SBI యొక్క దశాబ్దం కూడా" ఇది భారతదేశ వృద్ధికి మరియు SBI యొక్క పరిణామానికి మధ్య సహజీవన సంబంధాన్ని నొక్కి చెబుతుంది. భారతదేశం గ్లోబల్ స్టేజ్‌లో ఎదుగుతున్నప్పుడు, ఆర్థిక శక్తిగా, ఆవిష్కర్తగా మరియు వృద్ధికి ఎనేబుల్‌గా SBI పాత్ర గతంలో కంటే చాలా క్లిష్టమైనది. రాబోయే దశాబ్దం భారతదేశం మరియు SBI రెండింటికీ పరివర్తనాత్మక కాలం కావచ్చు, దేశ ఆర్థిక భవిష్యత్తును రూపొందించడంలో బ్యాంక్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. దీన్ని సాధించడానికి, ఉద్యోగులందరూ అత్యుత్తమ బ్యాంక్‌గా, అలాగే అత్యంత విలువైన బ్యాంకుగా ఉండేలా చూసుకోవాలి. శ్రీ సెట్టీ మాట్లాడుతూ, మనం ఎదురు చూస్తున్నప్పుడు, స్థిరత్వాన్ని కీలకంగా స్వీకరించడం, సాంకేతికతను స్వీకరించడంద్వారా ఉత్పాదకత స్థితిస్థాపకత యాంకర్‌గా ఉండటం ద్వారా భారతదేశంలో అత్యుత్తమ బ్యాంక్‌గా ఎదగడానికి మూడు స్తంభాలు మనకు మార్గనిర్దేశం చేస్తాయి. గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ద్వారా "2024 సంవత్సరానికి అత్యంత విశ్వసనీ యమైన బ్యాంకులు", "2024కి భారతదేశం యొక్క ఉత్తమ బ్యాంక్" జాబితాలో దేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో ఎస్‌బిఐ ముఖ్యమైన పాత్రను పోషిస్తూనే ఉందని, ఎస్‌బిఐ 4వ స్థానంలో ఉందని శ్రీ సెట్టీ చెప్పారు. అవార్డులు. ప్రపంచవ్యాప్తంగా టాప్ 10 బ్యాంక్‌లలో ఒకటిగా ఉండాలనే మా ఆకాంక్ష లక్ష్యాన్ని సాధించడానికి మేము కృషి చేస్తున్న ఒదున ఈ పురస్కారాలు మనపై మరింత బాధ్యతను పెంచుతాయి.

# రేపు బడుల్లో వంట బంద్.. కలెక్టరేట్ వద్ద ధర్నా

**– సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్**

**– ఎంఈఓకు మధ్యాహ్న భోజన కార్మికుల మెమోరాండం**




**యాచారం ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్సీ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల నేపథ్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఈఓ పాండురంగారెడ్డికి మెమొరాండం అందజేశారు. అనంతరం చందు నాయక్ మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 24న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలన్నారు. ధర్నా నేపథ్యంలో కార్మికులు రేపు అన్ని బడుల్లో వంట బంద్ చేయనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ. 10 వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చిందని ఇప్పటికీ ఆ ఊసే లేదన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పదివేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పెండింగ్ బిల్లుల చెల్లింపుతో పాటు గుడ్లు, వంటగ్యాస్, ప్రభుత్వమే సరఫరా చేయాల న్నారు. కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. వీటన్నిటి నేపథ్యంలో ధర్నా జరగనుందని కార్మికులంతా అధిక సంఖ్యలో ధర్నాలో పాల్గొనాలని కోరారు.

# గురుకుల పాఠశాల ప్రవేశానికి పరీక్ష

**మొయినాబాద్ ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి)**



మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు పరిధిలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ దేవేందర్ రెడ్డి శనివారం నేటి శుభోదయ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో 5,6,7,8,9, తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ చేయడం కోసం నిర్వహించే రాత పరీక్ష ఉదయం 11 నుండి 1: గంట వరకు ఉంటుంది తెలిపారు పరీక్ష కేంద్రాలకు ఉదయం 9 గంటల వరకు చేరుకోవాలని సూచించారు. ప్రవేశల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థి మాత్రం పరీక్ష రాసేందుకు రావాలన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే సమయంలో హాల్ టికెట్, ఆధార్ కార్డు,బోనో ఫైడ్ తో రావాలని తెలిపారు. ఎలక్ట్రానిక్ వస్తువుల తీసుకురాకూడదని తెలిపారు.

# వెలిమెల మోడల్ స్కూల్ ,ఉస్మాన్ నగర్, కస్తూరిబా పాఠశాలల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





- పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి.
- కిచెన్ షెడ్డు, స్టోర్ రూమ్ పరిశీలించిన కలెక్టర్.
- విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్.

సంగారెడ్డి , ఫిబ్రవరి 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

రామచంద్రపురం మండల పరిధిలోని, వెలిమెల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల, ఉస్మాన్ నగర్ కస్తూరిబాబ్ గాంధీ బాలికల పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సందర్భంగా పాఠశాలల్లో వంటగదిని డైనింగ్ హాల్ను, స్టోర్ రూమ్‌లో పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థుల కు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పిల్లలకు రుచికరమైన వంట వండి పెట్టాలని ఆదేశించారు. పాఠశాలలో సానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు. పదో తరగతి పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు శ్రద్ధతో చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తో మాట్లాడి వారి నైఫ్ నైపుణ్యాలను పరిశీలించారు. పరీక్షలు రాసే విధానం పై విద్యార్థులకు పలు సూచనలు అందించారు. విద్యార్థులకు మెరుగైన వసతితో పాటు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించి పదో తరగతిలో మెరుగైన ఫలితాలు 10/10 సాధన కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఈవో వెంకటేశ్వర్లు, కళాశాల ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు ఉన్నారు.

# కేటీఆర్, కవితను కలిసిన రవీందర్ యాదవ్





- తిరుమల శ్రీవారి ప్రసాదాలు అందజేత
- భవిష్యత్ లో మంచి అవకాశం వస్తుందన్న నేతలు
- శేరిలింగంపల్లిపై త్వరలోనే దృష్టి పెట్టుతామని వెల్లడి

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):

భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ కలిశారు. శనివారం తిరుమల శ్రీవారి ప్రసాదాలను కేటీఆర్, కవితకు అందజేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయ పరిణామాలు, పరిస్థితులపై రవీందర్ యాదవ్ ను అడిగి తెలుసుకున్నారు.రానున్న ఎన్నికల్లో రవీందర్ యాదవ్ కు సముచిత స్థానం దక్కుతుందన్న హామీని ఇచ్చారని ఆయన వెల్లడించారు. అలాగే తిరుమల శ్రీవారిని బీఆర్ఎస్ విజయం సాధించేలా,మళ్లీ కేసీఆర్ సీఎం అయ్యేలా చూడాలని కోరుకున్నట్లుగా కేటీఆర్,కవితకు రవీందర్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై పోరాడాలని కేటీఆర్ ఆయనకు సూచించారు. ఉద్యమకారులకు,యువతకు కేసీఆర్ ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లుగా గుర్తు చేసినట్లుగా వెల్లడించారు శేరిలింగంపల్లిలో భారాసను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నట్లుగా ఆయన చెప్పారు. త్వరలోనే నియోజకవర్గంపై పూర్తి దృష్టి సారించనున్నట్లుగా తెలిపారు.దీనిపై గతంలోనూ కేటీఆర్ తో చర్చించిన రవీందర్ యాదవ్.. తాజాగా నియోజకవర్గ పరిస్థితులపై వివరించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో గులాబీ జెండా విజయకేతనం ఎగరేయబోతుందని వెల్లడించారు. ఎంత మంది నేతలు పార్టీలు మారినా ప్రజలు భారాస వైపే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ పాలనపై ప్రజలు అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని, కేటీఆర్, కవిత నాయకత్వంలో హైదరాబాద్ ను విశ్వనగరాల సరసన, తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుపుతారని రవీందర్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహా కుంభమేళలో పుణ్య స్నానం చేసిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

బాలానగర్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :



కూకట్ పల్లి నియోజకవర్గం ప్రాంతానికి చెందిన కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళా లో త్రివేణి సంగమంలో శనివారం తమ కుటుంబ సభ్యులతో పుణ్య స్నానం చేస్తూ మహా శివునికి సూర్య నమస్కారం చేసి దేశం, తెలంగాణరాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నారు.

## శ్రీ విష్ణు శివాలయంలో భక్తి గీతం పోస్టర్ ఆవిష్కరణ



శామీర్ పేట్, ఫిబ్రవరి 22,(ప్రజాజ్యోతి)

ఉద్దెమర్రి అక్కన్న మాదన్న దేవాలయం లో పల్లి ఆర్ట్స్ యుట్యూబ్ భక్తి గీతం పోస్టర్ను విడుదల చేశారు. శనివారం మేడ్చల్ జిల్లా మూడు చింతల పల్లి మండలం ఉద్దెమర్రిలో అతిపురాతనమైన అక్కన్న మాదన్న లు నిర్మించిన శ్రీ విష్ణు శివాలయంలో మహా శివరాత్రి సందర్భంగా కళారత్న శ్రీబీం రచించిన భక్తి గీతం పోస్టర్ ను ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దోసకాయల వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలు దైవాన్ని నమ్మినప్పుడే దైవం మనందరిని రక్షిస్తుందని అన్నారు.అంతకు ముందు స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరంభక్తి గీతం పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో పల్లి ఆర్ట్స్ ఎండి, ప్రొడ్యూసర్ సుజాత రెడ్డి, డైరెక్టర్ శ్రీ రాఘవ రెడ్డి,పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు బొద్దుల వెంకటగిరి ప్రసాద్,ఆలయ కమిటీ సభ్యులు బూడిద రవీందర్ గౌడ్,సామల రాజి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల నర్సింలు,జాహింగిరి, తుమ్మ సత్యనారాయణ, జనార్ధన్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్తపేట బిజెపి డివిజన్ అధ్యక్షులు రాజేష్ పుట్టినరోజు వేడుకలు

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



వనస్థలిపురంలోని రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఉచిత వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించినారుకొత్తపేట డివిజన్ భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్ కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేసి వృద్ధులతో వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు అనంతరం వారికి ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటానని ఈ సందర్భంగా అన్నారు వృద్ధాశ్రమంలో వృద్ధులు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆ భగవంతుని కోరుతున్నామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కాట విజయ్ గౌడ్ స్వర్ణ శివ నేత కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం..

### – కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి



వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 22

జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందని, అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుంది అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా 300కు పైగా గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని వారి ఇంటి వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ రాష్ట్ర ఫిషర్మన్ కార్యదర్శి తలారి మల్లేష్ మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్ సీనియర్ నాయకులు జగ శంకరయ్య గౌడ్ జీతయ్య గారి కృష్ణ అరికల సత్తయ్య కుస్తీ శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు నగదు పంపిణీ చేసిన మాజీ ఎంపీటీసీ



కొల్చారం (ప్రజాజ్యోతి)

మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో (వీపీఎల్ ) సీజన్-01 టోర్నమెంట్ నిర్వహించగా ఫైనల్ మ్యాచ్లో రన్నర్ గా గెలుపొందిన విజేతలకు శనివారం నాడు పోత్తంశెట్టిపల్లి మాజీ ఎంపీటీసీ సాయిని భాగ్యలక్ష్మి సిద్దిరాములు మరియు బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు యాబన్నగారి రవితేజ రెడ్డిలు 10,000 రూపాయలు నగదు రన్నర్ టీం సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రన్నర్ టీం సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## ఎస్టీ గురుకులంలో ప్రవేశానికి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష: ప్రిన్సిపల్ శైలజ

సిర్గాపూర్ ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో గల గిరిజన గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో ఐదవ తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు ప్రవేశాలకై నిర్వహించబడుతున్న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఈనెల 23న నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శైలజ శనివారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ...ఎస్టీ ట్రైబల్ సెంటర్ లో 233 మంది పరీక్ష రాయబోతున్న విద్యార్థులు అందరూ సిర్గాపూర్ గిరిజన గురుకుల పాఠశాల వద్దకి 23వ తేదీ ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు హాల్ టికెట్, గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు), బాల్ పాయింట్ పెన్, పరీక్ష ప్యాడ్లతో సమయానికి సెంటర్ వద్దకు చేరుకోవాలని కోరారు.

# చేవెళ్లలో ఇందిరమ్మ నమూనా ఇల్లు

### – ఇందిరమ్మ నమూనా ఇల్లు కోసం స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):

పేదవారికి సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు నమూనాను ప్రతి మండలంలో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే కార్యాలయం పక్కన శనివారం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదల సొంత ఇంటి కలను నేరవేరుస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇంటి స్థలము ఉన్న వారికి ఇళ్ళ నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని గుర్తు చేశారు.ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు తెలిసే విధంగా నమూనా ఇల్లును నిర్మిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ నమూనా ఇళు ్ళ ప్రజలకు భరోసా కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, శంకర్పల్లి గోపాల్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం.....

### – జహీరాబాద్ మాజీ ఎంపీ బీవీ పాటిల్......

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.. అనంతరం బిజెపి ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.. దేశం మొత్తం భారతీయ జనతా పార్టీ వైపు చూస్తుందని.. ఇటీవల ఢిల్లీలో మహారాష్ట్రలో భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు.. బిజెపితోనే సుస్థిర పాలన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ.. మాజీ సర్పంచ్ సుధాకర్. మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్.. బొగుడాల కృష్ణ. రాజమల్ల సాయిలు.. ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులుగా అశోక్

మెదక్ (ప్రజాజ్యోతి )

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులుగా అశోక్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.శనివారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం యూనియన్ సమావేశం ఓరం సత్యనారాయణ ఆధ్వర్యంలో మెదక్ డివిజన్ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఓరం సత్యనారా యణ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కంపెనీ అధ్యక్ష కార్యదర్శుల అనుమతి మేరకు మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షునిగా అశోక్ ను నియమించడం జరిగిందని తెలిపారు, ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకత్వం కంపెనీ అధ్యక్ష కార్యదర్శులు నాపై నమ్మకంతో జిల్లా గౌరవ అధ్యక్ష పదవిని ఇచ్చిన సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ న్నానని ,అదేవిధంగా మెదక్ డివిజన్ యూనియన్ సభ్యులకు తూప్రాన్ డివిజన్ యూనియన్ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తామని అశోక్ స్పష్టం చేశారు .



## లింగంపేట మాజీ సర్పంచ్ కు సతీ వియోగం

తొగుట ఫిబ్రవరి22 (ప్రజా జ్యోతి ) :

మండలంలోని లింగంపేట మాజీ సర్పంచ్ గొడుగు అంజయ్య సతీమణి కనకమ్మ అనారోగ్యం తొ బాధపడుతూ శుక్రవారం రాత్రి మరణించారు.ఆమె కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యం తొ బాధపడుతుంది.విషయం తెలుసుకున్న మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆమె పార్థీవ దేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అంజయ్య గారిని పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల మాజీ పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు అబిద్ హుస్సేన్, నాయకులు మంగ నర్సింలు, యాదగిరి, గొడుగు ఐలయ్య, బండారు స్వామి గౌడ్ తదితరులు ఉన్నారు.



# విద్యార్థినిపై కీచక టీచర్ లైంగిక వేధింపులు

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :

కొండపాక మండలం ఖమ్మంపల్లి గ్రామంలో విద్యార్థినీలతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయునిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు త్రీ టౌన్ సీఐ విద్యా సాగర్ తెలిపారు. ఖమ్మం పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న దేవయ్య పాఠశాలలోని తొమ్మిదో తరగతికి చెందిన విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తిస్తూ విద్యార్థినులను శారీరకంగా వేధిస్తున్నట్లు తెలిపారు. కొద్దిరోజుల క్రితం ఓ విద్యార్థినిని సైన్స్ ల్యాబ్ లోకి పిలిపించుకొని అసభ్యంగా ప్రవర్తించాడనీ ఈ విషయం బయట చెబితే పరీక్షల్లో ఫెయిల్ చేస్తానని బెదిరిస్తూ వారిపై పలుమార్లు ఇలా అగైత్యానికి పాల్పడ్డాడని తెలిపారు. ఉపాధ్యాయిని వేధింపులు భరించలేక విద్యార్థినిలు ప్రధానోపాధ్యాయుడికి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ మమతకు ఫిర్యాదు చేశారు. వెంటనే ప్రధానోపాధ్యాయుడు జరిగిన విషయాన్ని డీఈఓ కు తెలుపుతూ సదరు ఉపాధ్యాయుడు పై ఫిర్యాదు చేశారనీ.. కాగా విషయం బయటకు రావడంతో విద్యార్థినిలు తల్లిదండ్రులు యువకులు శనివారం పెద్ద సంఖ్యలో పాఠశాలకు వచ్చి విద్యార్థినీలను శారీరకంగా మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న ఉపాధ్యాయుడిపై చర్య తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రీటౌన్ సిఐ విద్యాసాగర్ షీ టీం తో కలిసి వచ్చి పాఠశాలలో ఉపాధ్యాయుడు దేవయ్య విద్యార్థులతో ప్రవర్తించిన తీరుపై విచారణ జరిపారు. బాధిత విద్యార్థినిలు అందరూ జరిగిన విషయాన్ని పోలీసులకు తెలపడంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు దేవయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడు దేవయ్య పుట్టినరోజు పార్టీల పేరిట విద్యార్థుల ఇళ్లల్లోకి తరచుగా వెళ్లడం, రాత్రి సమయాల్లో వారి ఇండ్లలోకి సైతం వెళ్లేవాడని స్థానికులు అంటున్నారు. కాగా మైనర్ బాలికలను వేధిస్తూ అసభ్య ప్రవర్తనతో వారిని భయభ్రాంతులకు గురిచేసిన ఉపాధ్యాయుడు దేవయ్య పై ఫోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.



## క్రీడలు మానసికోల్లాసాన్ని పెంచుతాయి

-గ్రామీణ క్రీడలలో కబడ్డీ పోటీలకు మంచి ఆదరణ

-పలువురు గ్రామ పెద్దల సూచనలు



తాండూర్ ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి :

క్రీడాలు విద్యార్థుల మానసి కోల్లాసాన్ని పెంచుతాయాని బీఆర్ఎస్ పార్టీ తాండూర్ మండల బిసి సెల్ అధ్యక్షుడు ఆర్.సీ గౌడ్, మల్కాపూర్ గని కార్మిక సంఘం పిఐసి కమిటీ చైర్మన్ పండరి, డైరెక్టర్లు బోయిని నర్సింలు,వడ్ల మల్లేశం, జక్లపల్లి శ్రీశైలం సూచించారు. ఈ సందర్బంగా నిర్వహించిన కబడ్డీ పోటీలలో విజేతలుగా నిలిచిన శివాజీ టీమ్ ( మోడల్ స్కూల్ జిన్గుర్తి )టీం మొదటి బహుమతి గెలుచుకోగా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన టీమ్ ద్వితీయ బహుమతిని సొంతం చేసుకు న్నట్లు ప్రకటించారు. టీమ్ సభ్యులకు మొదటి బహుమతిగా రూ 5వేల నగదు అదేవిధంగా ప్రోత్సాహక బహుమతులను అందిం చారు. ద్వితీయ స్థానంలో నిలిచిన కబడ్డీ టీంకు రూ 2 వేల రూపాయలు నగదు కప్‌లు అందజేశారు. క్రీడలతోపాటు చదువులో సైతం రాణించాలని. సూచించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు యువజన సంఘ ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముదురుతున్న ఎండలు..ఎండుతున్న వరి పైరులు






- పక్కన మల్లన్నసాగర్ ఉన్న ఫలితం శూన్యం
- బోరుబావుల్లో తగ్గిన భూగర్భజలాలు
- సాగు నీరు అందించాలని రైతుల విజ్ఞప్తి

తొగుట ఫిబ్రవరి22 (ప్రజా జ్యోతి ):

పక్కనే మల్లన్నసాగర్ ఉన్న పంట పొలాలు ఎండిపోవట్టే అంటూ పాట పాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నో ఆశలతో యాసంగిలో వరి సాగు చేసిన రైతుల వరి పంటలు ప్రస్తుతం సాగునీరు అందక ఎండుముఖం పడుతున్నాయి. తొగుట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సుమారు నాలుగు వేలకు పైగా యాసంగిలో వరి పంటను సాగు చేశారు. గతంలో ఎన్నాడు లేని విధంగా ఫిబ్రవరి నెలలో ఎండలు ముదరడం వల్ల గ్రామాల్లో బోరుబావులలో భూగర్భజలాలు తగ్గుముఖం పట్టాయి. గత ప్రభుత్వ హయాంలో మండలంలోని మల్లన్నసాగర్ ప్రాజెక్టు ను నిర్మించారు. మల్లన్నసాగర్ తో భూగర్భజలాలు పెరుగుతాయని ఆశలు పెంచుకున్న రైతుల ఆశలు ప్రస్తుతం యాడిశయాలుగా మారుతున్నాయి. పక్కన ప్రాజెక్టు ఉన్న వరి పంటలు ఎండిపోతున్నాయి. దీంతో పంట సాగుకు పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంకట్రావ్ పేట, చందాపూర్, తొగుట, లింగారెడ్డి పల్లి, లింగాపూర్, ఘనపూర్ కాన్గల్ తదితర గ్రామాల్లో వరి పంటలు ఎండుముఖం పడుతున్నాయి. చెరువు కుంటలకు ప్రాజెక్టు కాల్వల ద్వారా కూడా నీరు సరఫరా చేయకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.వాగుకు దగ్గరగా ఉన్న పొలాలకు కొంతమేర సాగు నీరు సమస్య లేకున్నా దూరంలో ఉన్నా రైతుల పొలాలకు కష్టంగా మారింది. చెరువు, కుంటలో కూడా నీరు తగ్గుతుంది. సంబంధిత అధికారులు స్పందించి కాల్వల ద్వారా చెరువు, కుంటలు నింపి సాగు నీరు అందించాలని మండల రైతులు కోరుతున్నారు.

## పది పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి
- ఏఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 860 టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ



చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):

పది పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని సర్దార్ నగర్, మన్మర్రి, దోస్వాడ, హెూలీ స్పిరిట్, గర్ల్స్ స్కూల్, షాబాద్ కేజీబీవీ, మాంటిసోరి స్కూల్, నవజీవన్ స్కూల్, బాయ్స్ హై స్కూల్, తాళ్లపల్లి ప్రభుత్వ పాఠశాల, చైతన్య మోడల్ స్కూల్, మోడల్ కళాశాల, ధ్యానహిత, పోతుగల్ స్కూల్, హైదరాబాద్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఏఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ఏలుగంటి అభిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో 860 మంది విద్యార్థులకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, జామెంట్రీ బాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి విద్యార్థి జీవితంలో 10 వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన అభిరామ్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీలు గుండాల అశోక్ కుమ్మరి చెన్నయ్య మాజీ సర్పంచులు రవీందర్ నాయక్, నర్సింలు, జంగయ్య, శ్రీనివాస్, శేఖర్, ఆంజనేయులు, తౌషిప్, దయాకర్, సూర్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 10 లక్షల ఎంపీ నిధులతో మొరంగపల్లిలో సిసి రోడ్లు ప్రారంభం

మోమిన్ పేట్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)

వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని మోమిన్ పేట్ మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో, భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో 10 లక్షల నిధులు మంజూరుతో సిసి రోడ్లు ప్రారంభించిన, భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ మెంబర్ జిల్లా బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు భుజంగ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, బూత్ అధ్యక్షులు మహేందర్, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రాణికబద్ధంగా ముందుకు సాగితే దేనినైనా సాధించగలం

**- వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్**




**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):**

ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే దేన్నైనా సాధించగలరని వికాస్ జూనియర్ కళాశాల వ్యవస్థాపకులు,ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్ అన్నారు. శనివారం నాడు స్థానిక క్లబ్ హాల్ ఆవరణలో వికాస్ జూనియర్ కళాశాల సీనియర్ విద్యార్థులకు, జూనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు( ఫేర్వెల్) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఇంటర్మీడియట్ దశ లోనే విద్యార్థి భవిష్యత్తు నిర్ధారించబడు తుందని,ఈ దశలో పెడత్రోవ పట్టకుండా తల్లిదండ్రులు, అధ్యాపకులు, పెద్దలు చెప్పిన మాటలు వినాలని, సన్మార్గంలో వెళ్లాలని ఉద్బోధించారు. జయాపజయా లను సమానం గా స్వీకరించాలని, అపజయాలకు కుంగి పోకుండా, వాటిని సవాలుగా తీసుకొని జయం కోసం కృషి చేయాలని అన్నారు. పరీక్షలు దగ్గరలో ఉన్నందున కాలం వృధా చేయకుండా చదువు కొని, మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచిపేరు తీసుకొని రావాలని అన్నారు. మీరు ఏమి కావాలను కుంటే అది కాగలరని, దానిని బట్టి మీ కృషి, ప్రయత్నం ఉండాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులచే నిర్వహింప బడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరింపజేశాయి.

# ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాముల పండ్ల పంపిణీ



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో అచ్చంపేట డివిజన్ ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం శివరాత్రి పండుగ సందర్భంగా పాదయాత్రగా బయలుదేరుతున్న శివ స్వాములకు ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మన్సూర్ మాట్లాడుతూ ఎంతో నిష్ఠతో శివమాల ధరించి శివరాత్రిని పురస్కరించి పాదయాత్రగా బయలుదేరుతున్న శివ స్వాములకు ఫలహారాలు పంపిణీ చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. శివ స్వాములు ఎంతో నిష్ఠతో పాద యాత్రగా బయలుదేరడం అభినందనీయమని వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రశంసించారు. రాబోయే రోజుల్లో శివ స్వాములకు మరిన్ని సేవా కార్యక్రమం నిర్వహిస్తామని మన్సూర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ప్రతినిధులు ఎండి ఖలీల్, ఖదీర్ తదితరులు ఉన్నారు.

# రోడ్డుపై ఇష్టానుసారంగా దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవు

**- రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ**

**- మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ ఖాజా మొయిజుద్దీన్**

**- వ్యాపారులకు ఆదివారం సాయంత్రం వరకి సమయం ఇచ్చిన అధికారులు**



**మొయినాబాద్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి )**

హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై వాహనదారులకు ఇబ్బంది కలిగించే విధంగా ఇష్టారాజ్యం గా దుకాణాలను, వాహనాలను పార్కింగ్ చేస్తే ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ దుకాణదారులను హెచ్చరించారు. శనివారం ఆయన మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ ఖాజా మొయిజుద్దీన్ కలిసి అజీత్ నగర్ పాత చౌరస్తా నుంచి అజీజ్ నగర్ చౌరస్తా, హిమాయత్ నగర్ చౌరస్తా, అమ్డపూర్ చౌరస్తా వరకు హైదరాబాద్-బీజాపూర్ జాతీయరహదారిపై ఏర్పాటు చేసిన వివిద దుకాణదారులతో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు దుకాణదారులకు పలు సూచనలు చేశారు. వాహనదారులకు ఇబ్బంది కలిగిం చవద్దని, రోడ్డు పక్కనే వాహనాలను పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాల నివారణకు రోడ్డుకు అనుకొని దుకాణాలను ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల ఈ రోడ్డుపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని దీనిని దృష్టిలో పెట్టుకొని దుకాణదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సూచించారు. అనంతరం మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ ఖాజా మొయిజుద్దీన్ మాట్లాడుతూ రోడ్డు పక్కన చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్య పనుల్లో నిర్లక్ష్య వహిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. మొయినాబాద్ నూతన మున్సిపల్ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ రాజేందర్ గౌడ్, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# చిన్ననాటి జ్ఞపకాలను గుర్తు చేశాయి - ఇన్స్పెక్టర్ నర్సింగరావు






**- ఘనంగా వరల్డ్ థింకింగ్ డే**

**సికింద్రబాద్/కంటోన్మెంట్.22 (ప్రజా జ్యోతి):**

తన చిన్ననాటి జ్ఞపకాలను గుర్తు చేశాయని రాంగోపాల్పేట్ పోలీస్ ఇన్స్పెక్టర్ నర్సింగరావు అన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుల జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే థింకింగ్ డే ( ఆలోచనా దినోత్సవాన్ని) జరుపుకుంటారు. అందులో భాగంగా శనివారం సికింద్రాబాద్ సర్దార్ పటేల్ రోడ్డులోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సికింద్రాబాద్ జిల్లాం కార్యలయంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయి బెడెన్ పొవెల్, లేడి బెడెన్ పొవెల్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణలో చిన్ననాటి నుండి క్రమశిక్షణను అలవరచడం ఏంతో అభినందనీయమని, చిన్ననాటి నుండి క్రమశిక్షణతో ఉంటే భవిష్యత్తులో పెద్దవారైన తరువాత మంచిగా ఉంటూ పోలీసులకు పని తక్కువ చేసిన వారవుతారని, ఇలాంటి వాటిలో తమ పిల్లలను చేర్చి వారిని మరింత మంచి పౌరులుగా మారే విదంగా తల్లిదండ్రులు చూడాలని ఆకాంక్షించారు. అంతకు ముందు జిల్లా అధ్యక్షులు మాధవరావు మాట్లాడుతూ... స్కౌట్ వ్యవస్థాపకులు చూపిన మార్గంలో, స్కౌట్ మాస్టర్లు, గైడ్ క్యాప్టెన్లు, తల్లిదండ్రుల దిశా నిర్దేశంలో పయనించి స్కౌట్స్, గైడ్స్ భవిష్యత్తులో ముందుకు సాగాలని పిలుపుని చ్చారు. అనంతరంస్కౌట్స్ గైడ్స్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఉదయం నుంచి విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీలలో విజేతలకు, ఇటీవల తమిళనాడు తిరిచిరాపల్లిలో నిర్వహించిన డైమండ్ జూబ్లి జాంబోరీలో జిల్లా నుంచి పాల్గొని తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించిన స్కౌట్స్, గైడ్స్, రోవర్స్, రేంజర్లను అభినందిస్తూ ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమలో ఏఎసై సాంబ నాయక్, డాక్టర్ గీతా, దక్షిణ మధ్య రైల్వే పీఆర్ఓ రాజేష్, జిల్లా ఛీఫ్ కమీషనర్ కేవి దేవ్ థత్, జిల్లా కార్యదర్శి రమేష్ చందర్, కోశాధికారి రాజశేఖర్ రేడ్డి ఉపాధ్యక్షులు మనోజ్కుమార్, ట్రైనింగ్ కమీషనర్ విజయభాస్కర్, ఆర్గనైజింగ్ కమీషనర్లు గౌరీనాధ్ సంగీతా పాం డే. కమీషనర్లు డాక్టర్ ఎంహెచ్ భతేనా. రాజేశ్వరి, విష్ణు ప్రసాద్. పలువురు స్కౌట్ మాస్టర్లు, గైడ్ క్యాప్టెన్లు, స్కౌట్స్, గైడ్స్, రోవర్స్, రేంజర్స్ పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ వ్యవస్థను మెరుగుపరచాలి రాష్ట్ర సలహా బోర్డు సభ్యులు జీ.ఇస్మాయిల్

**అలంపూర్, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి) :**



జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న బిఎస్ఎన్ఎల్ టెలికం శాఖను అభివృద్ధి కోసం సిగ్నల్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేయాలని రాష్ట్ర బిఎస్ఎన్ఎల్ సలహా బోర్డు సభ్యులు జి.ఇస్మాయిల్ తెలిపారు. బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర సలహా బోర్డు మొదటి సమావేశం శనివారం సంగారెడ్డి జిల్లాలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశం బిఎస్ఎన్ఎల్ టెలికం శాఖ జనరల్ మేనేజర్ రాజేశ్వర అధ్యక్షతన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. బిఎస్ఎన్ఎల్ వ్యవస్థను అభివృద్ధి వైపు నడిపేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక లక్ష 28 కోట్ల రూపాయలను కేటాయించినట్లు గుర్తు చేశారు. మన ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాల్లో కూడా బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ లభించే విధంగా కొత్త టవర్లను ఏర్పాటు చేయాలని సూచించినట్లు సలహా బోర్డు సభ్యులు జీ.ఇస్మాయిల్ తెలిపారు. సలహా బోర్డు సభ్యులను బిఎస్ఎన్ఎల్ టెలికం శాఖ జెటిఓ సంతోష్ సన్మానించారు. సమావేశంలో సలహా బోర్డు సభ్యులతో పాటు ఆశాఖ అధికారులతో పాటు ఎంపీలు రఘునందన్ రావు, సురేష్ కుమార్ పాల్గొన్నట్లు తెలిపారు.

# యువత పైనే నరేందర్ రెడ్డి గెలుపు భాద్యత





- నిర్లక్ష్యం చేయొద్దు.. గ్రాద్యు యేట్స్ ఎన్నికలు.. రానున్న ఎన్నికలకు నాంది
- విద్యారంగంలో సేవ చేస్తున్న నరేందర్ రెడ్డిని గెలిపించాలి.
- మెదక్ ను చార్మినార్ జోన్ లో కలిపేలా సీఎం దృష్టికి తీసుకెళ్తా
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- ఆలోచించి ఓటేయ్యాలి మన సత్తా చాటాలి మంత్రి కొండా సురేఖ

మెదక్ (ప్రజాజ్యోతి)

ప్రతినిధి కరీంనగర్,నిజామాబాద్,ఆదిలాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా 30 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవ చేస్తున్న నరేందర్ రెడ్డి విద్యావేత్తకు అవకాశమిచ్చిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరు నరేందర్ రెడ్డిని పట్టభద్రులంతా భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.మెదక్ ను చార్మినార్ జోన్ లో కలిపేలా సీఎం దృష్టికి తీసుకెళ్తానని దామోదర హామీ ఇచ్చారు.శనివారం మెదక్ లోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్స్ లో పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకమన్నారు. 14 నెలల కాంగ్రెస్ పాలనల్లో ఒక్కో హామీ అమలుచేస్తున్నామని తెలిపారు.జాబ్ క్యాలెండర్ అమలుచేస్తామని చెప్పి 56 వేల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉందని,దేశంలో ఎన్నో చట్టాలు తెచ్చిందని గుర్తు చేశారు. 30 ఏండ్లు గా విద్యా రంగంలో నరేందర్ రెడ్డి సేవ చేస్తున్నారని మన అభ్యర్థి నరేందర్ రెడ్డి గొప్పవిద్యావేత్త అని గెలిపించాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపైన ఉందని సూచించారు. ఆరు మసాల్లో ఎస్సి వర్గీకరణ పై క్యాబినెట్ అమోధించి అసెంబ్లీ తీర్మానం చేశామని చెప్పారు. మెదక్ ను సిరిసిల్ల నుండి చార్మినార్ జోన్ లో కలిపేలా సీఎం దృష్టికి తీసుకెళ్తా.. సానుకూల నిర్ణయం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.27న జరిగే గ్యాద్యుయేట్స్ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని మంత్రి కోరారు. జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలనకు ఈ ఎన్నిక నిలువుటద్దమని అన్నారు. ఇది మనకొక ఛాలెంజ్ అని గ్యాద్యుయేట్స్ కు ఎవరికి ఓటేయాలో తెలుసన్నారు. బిఆర్ఎస్ వాళ్ళు బీజేపీ కి మద్దతు ఇస్తున్నారని, కేంద్ర బడ్జెట్ లో ఇద్దరు కేంద్రమంత్రులు ఉండి రాష్ట్రానికిగాడిద గుడ్డు తెచ్చింద్రని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీ కి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ సీటు పై అదిష్టానం దృష్టి ఉందని,నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులకు మంత్రి సూచించారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని అన్ని వర్గాల ప్రజలకు ఆయన అండగా ఉంటాడని సేవాగుణమున్న వ్యక్తిని ఎన్నుకోవాలని పట్టబధ్రులకు సూచించారు. న్యాయం చేస్తా గెలిపించండి

ఎం అంటే మైనంపల్లి...ఎం అంటే మెదక్ జిల్లా అంతా అదే అభ్యర్థి.......... నరేందర్ రెడ్డి

ఎమ్మెల్సీ ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధిగా పనిచేస్తానని, నిరుద్యోగులకు ఉద్యోగ ఆహార భద్రత అందిస్తానన్నారు. ఎం అంటే మైనంపల్లి, ఎం అంటే మెదక్ అనే పేరును సంపాదించుకున్న హన్మంత్ రావుకు జనాదరణ పొందడం గర్వించదగ్గ విషయమన్నారు. సొంత నిధులు మూడు లక్షల రూపాయలతో ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు అందిస్తానని, మెదక్ జిల్లాలో ఆల్ఫోర్స్ ఆధ్వర్యంలో ఉచిత విద్య కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మెదక్ ప్రజలకు యూనివర్సిటీ విద్యను అందుబాటులోకి తీసుకొస్తానని తెలిపారు. జిల్లా కేంద్రం లో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు కోసం స్థానిక ఎమ్మెల్యే తో కలిసి కృషి చేస్తానన్నారు. మౌలిక వసతుల రూపకల్పన కోసం ప్రయత్నం చేస్తానని తెలిపారు.పట్టభద్రు లందరూ మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,సీనియర్ నాయకులు నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి,దుబ్బాక ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి, సుప్రభాత రావు,ప్రభాకర్ రెడ్డి,మహిళా జిల్లా అధ్యక్షురాలు భవాని,శ్రీనివాస్ చౌదరి,మైపాల్ రెడ్డి,రామచందర్ గౌడ్,హాఫిజోద్దీన్, రమేష్ రెడ్డి, జీవన్ రావు, బొజ్జ పవన్, ఉప్పల రాజేష్, చంద్రబోస్, యాదగిరి, వెంకటరమణ తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్రా యాత్రకు వెళ్తున్న మిత్రునికి ఘన సన్మానం

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి22:



నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రం నికి చెందిన మహమ్మద్ ఇక్బాల్ ఉమ్రా యాత్రకు వెళ్తున్న శుభ సందర్భంలో చికిని శంకరయ్య పూలమాల చాలువతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా సాక్షి రిపోర్టర్ అంజయ్య మాట్లాడుతూ ఉమ్మడి మద్దూర్ మండలం నుంచి ముస్లిం సోదరులు ఉమ్రా,హజ్ వెళ్తుంటే వాళ్లకు తమ వంతు సన్మానం చేస్తామని చెప్పారు.జామా మస్జిద్, అల్ జుబేది మస్జిద్ ఇమామ్లకు, కమిటీ సభ్యులకు కూడా శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఖయ్యాం,మున,పీర్ అహమద్,హబీబ్, చాంద్ పాషా,హుసేన్,అన్వర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం,కేసు నమోదు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి22:




నారాయణపేట జిల్లా మద్దూరు మండలం పిల్లి గుండు తండాకు చెందిన చిట్టి బాయి భర్త రవి నాయక్, వయసు: 28 సంవత్సరాలు, తేదీ 20.02.2025 నుంచి కనిపించడం లేదు అని మరియు భర్త రవి నాయక్ తో గొడవపడి ఇంటిలో నుంచి వెళ్లిపోయిందని చిట్టి బాయి యొక్క తండ్రి విస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడమైనది. చిట్టి బాయికి ముగ్గురు పిల్లల సంతానం కలరు. ఆచూకి తెలిసిన వారు కింది నంబర్ 8712670407 కు తెలపగలరు.

## శివ గోపురానికి భూమి పూజ

- సంగారెడ్డి జిల్లా కు చెందిన దాతలు 30 లక్షల విరాళం
- భూమి పూజకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ
- చైర్మన్ బీరం మాధవరెడ్డి ఈవో శ్రీనివాసరావు

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)




నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామం సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న ఉమా మహేశ్వరం ఆలయ కింద భోగ మహేశ్వరం వద్ద మెట్ల మార్గం దగ్గర సంగారెడ్డి జిల్లాకు సంబంధించిన దాతలు 30 లక్షల రూపాయలతో శివ గోపుర నిర్మాణానికి ముందు కొచ్చారని శనివారం ఆలయ చైర్మన్ మాధవ రెడ్డి ఈవో శ్రీనివాసరావు ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై శివ గోపురానికి భూమి పూజ గావించడం జరుగుతుందన్నారు. మెట్ల మార్గం వద్ద ఆర్చి నిర్మాణంతో పాటు 20 ఫీట్ల శివుని విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందని చైర్మన్ మాధవరెడ్డి ఈవో శ్రీనివాసరావు వివరించారు. ఈ కార్యక్రమానికి భక్తులతో పాటు ఆలయ కార్యవర్గం భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

## శివ స్వాములకు పండ్లు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 22 ప్రజా జాతి

శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో సొసైటీ అధ్యక్షుడు దాసరి నిరంజన్ మరియు కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో శివ స్వాములకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను, శ్రీరాముని బొమ్మగల లోగోలను, మంచినీళ్ల బాటిల్లను స్వాములకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం శ్రీనివాసులు, తీగల భాస్కర్, నిరంజన్ యాదవ్, ఏటిగడ్డ శ్రీనివాసులు, పూలమ్మోని వీరయ్య, పాలమూరు శంకరయ్య, రాగిశెట్టి పుల్లయ్య, మల్లికార్జున్, మాధవరావు, ఆంజనేయులు, ఉప్పల రవి, కృష్ణయ్య, వల్ల బుచ్చన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు.

నర్వ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి



పాతర్చెడ్ గ్రామానికి చెందిన కుర్వ నరసింహులు తండ్రి నరసప్ప వయసు 50 సంవత్సరాలు, వృత్తి గొర్ల కాపరి ఈ నెల 6వ తేది న ఇంటి నుంచి వెళ్ళిపోయాడని కుర్వ నరసింహులు భార్య కుర్వ శామలమ్మ శనివారం పోలీసులకు పిర్యాదు చేసింది. శనివారం ఎస్సై కురుమయయ్య వివరాలు వెల్లడించారు. నర్సింహులు చుట్టు పక్కలోనే తమ గొర్రెలు కాస్తూ ఉండేవాడు. ఈ నెల 6వ తేది రోజు ఇంట్లో తన కుటుంబ సభ్యులతో చిన్నపాటి గొడవ జరిగి, అలిగి ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయి తిరిగి రాలేదు. ఇంట్లో నుంచి వెళ్లినప్పుడు అతను మెరూన్ కలర్ ప్యాంట్,లేత ఆరేంజ్ కలర్ చొక్కా మరియు పింక్ కలర్ టవల్ వేసుకున్నాడు. వేసుకున్నాడు. మిస్సింగ్ అయిన అతని ఆచూకి ఎవరికైనా తెలిస్తే నర్వ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, అలాగే 8712670410, 9949488647 నెంబర్లకు తెలియ జేయాలని ఎస్సై కురుమయ్య తెలిపారు.

## శనేశ్వర స్వామికి తిల తైల అభిషేక పూజలు

**-పరమశివునికి రుద్రాభిషేకాలు**



నాగర్ కర్నూలు, ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి

బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో మాఘమాసం బహుళ నవమి శనివారం నాడు శ్రీ పార్థ సప్త జేష్ట మాత సమేత శనేశ్వర స్వామికి ప్రధాన అర్చకులు గర్భమఠం విశ్వనాథ శాస్త్రి ఆధ్వర్యంలో తిల తైలాభిషేకాలు, పరమ శివునికి రుద్రాభిషేకాలు, అర్చనపూజలు ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు భక్తి శ్రద్దలతో అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచన తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య, వైస్ ప్రిన్సిపల్ ధర్మ,అధ్యాపక బృందం,విద్యార్థుల బృందం,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు, పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీల్లో సత్తా చాటుతున్న నాగర్కర్నూల్ జట్టు

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి



వికారాబాద్ లో జరుగుతున్న సబ్ జూనియర్ కబడ్డీ పోటీ ల్లో నాగర్ కర్నూల్ జిల్లా జట్టు సత్తా చాటుతుంది. శని వారం వరంగల్ జిల్లా జట్టుతో జరిగిన కబడ్డీ పోటీల్లో నాగర్కర్నూల్ జిల్లా జట్టు గెలిచి క్వార్టర్ ఫైనల్ కు చేరుకుంది. జిల్లా కబడ్డీ క్రీడాకారులు కనబ రుస్తున్నా ప్రతిభ పట్ల కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

## అంజనీ మాత సేవా సమితి ఆధ్వర్యంలో స్వాములకు పండ్ల పంపిణీ

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో శివరాత్రిని పురస్కరించు కొని శనివారం శివ స్వాములు పాదయాత్రగా శ్రీశైలం క్షేత్రానికి బయలుదేరుతున్న సందర్భంగా, అంజనీ మాత సేవా సమితి కార్యానిర్వాహక అధ్యక్షుడు ప్రముఖ కవి, వాగ్గేయకారుడు సామాజికవేత్త బిజెపి రాష్ట్ర నాయకుడు మండికారి బాలాజీ, సేవా సమితి అధ్యక్షురాలు రాజపుత్ర సునితా బాయ్, పాదయాత్రలకు బయలుతున్న స్వాములకు పండ్లు ఫలహారాలు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహక అధ్యక్షుడు మండికారి బాలాజీ మాట్లాడుతూ రెండు దశాబ్దాల నుంచి సేవా సమితి ఆధ్వర్యంలో శివ స్వాములకు వివిధ రకాల సేవలు అందిస్తున్నామని ఈ సందర్భంగా మండికారి బాలాజీ వ్యాఖ్యానించారు. ఈ నల్లమల్ల అటవీ ప్రాంతంలో పాదయాత్రగా ఎంతో నిష్టతో శివమాల ధరించి పాదయాత్రగా బయలుదేరుతున్న శివ స్వాములు అచ్చంపేట ప్రాంతంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో అన్ని రకాల సేవలు శివ స్వాములకు అందిస్తున్నామన్నారు . అదేవిధంగా రోడ్డు మార్గంలో శివ స్వాములకు ఆరోగ్య సమస్యలు తలెత్తిన పరిష్కరించే విధంగా ఈ ప్రాంతంలో ఆరోగ్యశాఖ అధికారులు హెల్త్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. కొన్ని సంఘాల ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో స్వాములకు అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శివ కృష్ణవేణి, భూపని చంద్రకళ, ప్రధాన కార్యదర్శి హేమలత, సంఘం కార్యదర్శులు వరలక్ష్మి, సంగీతా బాయ్, గో రక్షా ప్రముఖ రంగినేని రవీందర్, పద్మాబాయి, తిరుమల, శ్రీదేవి, కవిత, కొండూరు గోపి, ఆనంద్, బీసం ఆంజనేయులు, నీల శ్రీనివాసులు, సతీష్ చారి, రామచంద్రయ్య శివ స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వట్టెం ఆలయాన్ని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి కే.శరత్





**-జిల్లా కోర్టులో సోలార్ విద్యుత్ ప్రారంభం**

**-జస్టిస్ బోర్డు భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కే.శరత్ శనివారం నాగర్ కర్నూల్ జిల్లాలోని వట్టెం వెంకన్న స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం జిల్లా కోర్ట్ లో జూనియర్ జస్టిస్ బోర్డు భవనాన్ని, సోలార్ విద్యుత్తును ప్రారంభించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి కే.స్వరాజ్య లక్ష్మి అధ్యక్షతన యశోద హాస్పిటల్,సికింద్రాబాద్ సహకారం తో అడ్వకేట్ అలవెందర్ గౌడ్,డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో 12 రకాల సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరాన్ని 400 మంది వినియోగించు కోగా అందులో అడ్వకేట్లు .కోర్టు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు గుండె సంబంధిత పరీక్షలు, ఊపిరి తిత్తుల పరీక్షలు, షుగర్ బీపీ తదితర వైద్య పరీక్షలను చేయించు కున్నారు. అనంతరం జిల్లా కోర్టు ప్రాంగణంలో హైకోర్టు న్యాయమూర్తి కేశరథ ఆధ్వర్యంలో జిల్లా కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో న్యాయ సేవలు, న్యాయ ప్రక్రియలు, వివిధ శాఖల విధుల పై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు, జిల్లా కలెక్టర్ బిదావత్ సంతోష్, బార్ కౌన్సిల్ సభ్యుడు టి.హనుమంత్ రెడ్డి, జడ్జీలు సబిత, శ్రీదేవి, కావ్య, శ్రీనిధి, అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్, ఎక్సైజ్ సూపరిన్టెండెంట్ గాయత్రి, జిల్లా పోలీస్ అధికారులు, రెవెన్యూ, మున్సిపల్, ఫారెస్ట్, ఎక్సైజ్ శాఖల అధికారులు, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి వైద్యాధికారి డాక్టర్ ప్రసన్న





నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి

అనుమానం ఉన్న ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి టి. ప్రసన్న అన్నారు.శనివారం బిజినేపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో సంపూర్ణ సురక్ష కేంద్రం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నాగర్కర్నూల్ మరియు లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రసన్న ఆధ్వర్యంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆవరణలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో గంగారంతో గ్రామం తో పాటు వివిధ తాండాల ప్రజలు పాల్గొన్నారు. శిబిరంలో 142 మందికి హెచ్ఐవి,హెపటైటిస్ బి,మరియు హెపటైటిస్ ఎసిపిలిస్ వ్యాధులపై స్క్రీన్ ఇన్ వ్యక్త పరీక్షలు నిర్వహించారు. జీవన శైలి వ్యాధులైన రక్తపోటుమరియు మధుమేహ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించిన అనంతరం వైద్యాధికారి ప్రసన్న మాట్లాడుతూ అను మానమున్న ప్రతి ఒక్కరు హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని హెచ్ఐవి వ్యాధి పట్ల,నివారణ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,ఎయిడ్స్ రోగుల పట్ల వివక్ష చూపరాదన్నారు.ఈ కార్యక్రమంలో దిశా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రమేష్,డాక్టర్ తేజస్విని, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఐటిసి కౌన్సిలర్ బంగారయ్య, ఆశా కార్యకర్తలు నాగ జాత, జయమ్మ ,సుజాత, వసంత, ఎస్ ఎస్ కే సంస్థ ఆంజనేయులు, శివకుమార్ పాల్గొన్నారు.

# యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్ ఘటన విచారణకు కమిటీ ఏర్పాటు

- తాత్కాలికంగా లా పరీక్షలు వాయిదా
- ఫుడ్ పాయిజన్ కు గురైన విద్యార్థులు అందరూ క్షేమంగానే ఉన్నారు
- నిమ్స్ యూనివర్సిటీ యజమాన్యం వెల్లడి

జడ్చర్ల : ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)



జడ్చర్ల మండల పరిధిలోని పోలేపల్లి స్టేజి లో ఉన్న నిమ్స్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్ ఘటనపై యూనివర్సిటీ యాజమాన్యం విచారణకు కమిటీ నియమించిందని ఫుడ్ పాయిజన్ బారినపడ్డ 29 మంది విద్యార్థులు క్షేమంగానే ఉన్నారని అందరూ డిశ్చార్జ్ అయ్యారని యూనివర్సిటీ ప్రొవైస్ ఛాన్సలర్ మీనా చింతామనేని అభినవ్ లో తెలిపారు శనివారం నిమ్స్ యూనివర్సిటీ ఆవరణలో ఫుట్పాయిజన్ ఘటనపై యూనివర్సిటీ యాజమాన్యం పంపిన విచారణ కమిటీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఘటన జరగడం దురదృష్టకరమని ఈ ఘటన యూనివర్సిటీలో వండిన ఫుడ్ తినడం వల్ల కాలేదని విద్యార్థులు బర్తే పార్టీ చేసుకొని బయట తిన్న ఫుడ్ వల్ల 29 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని వైద్య ప్రదేశాలు నిర్వహించిన తర్వాత డాక్టర్లు ఈ విషయాన్ని తెలిపారని వారు తెలిపారు ఫుడ్ పాయిజన్ బారిన పడ్డ విద్యార్థులు అందరూ క్షేమంగా అనే ఉన్నారని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు ఆ ఘటన జరిగిన రోజు సుమారు వెయ్యి మంది విద్యార్థులు తిన్నారని కొంతమంది విద్యార్థులు అసౌకర్యానికి అను భవించినప్పటికీ నిపుణులైన వైద్యుల మార్గదర్శకత్వంలో తక్షణ వైద్యశాల సాయంత్రం తక్షణ వైద్య సహాయం అందించామని ఈ ఘటనపై విశ్వ విద్యాలయ అడ్మినిస్ట్రేషన్ పరిస్థితి నిశితంగా పర్యవేక్షిస్తూనే ఉంటుందని విద్యార్థుల శ్రేయస్సుకు అత్యంత ప్రధాన్యత ఇస్తూ అవసరమైన చర్యలను యూనివర్సిటీ పతిస్టం చేసిందని అన్నారు ఈ ఘటన పై పూర్తి పారదర్శకతను నిర్ధారించడానికి పరిస్థితిని విద్యార్థులు తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూనే ఉన్నామని విద్యార్థులు ఆరోగ్యం మరియు శ్రేయస్సు మా పదాన్ని అతన్ని భవిష్యత్తులో ఎటువంటి సంఘటన జరగకుండా ఆహార భద్రత ప్రోటోకాల్ ను బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని వారు వెల్లడించారు ఈ ఘటనను మరింత లోతుగా విచారించి ఎవరైనా బాధ్యులు ఉంటే వారిపై చర్యలు చేపడతామని వారు తెలిపారు విద్యార్థుల పరిస్థితిని అర్థం చేసుకొని యూనివర్సిటీలోని లా పరీక్షలను వాయిదా వేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ రిజిస్టర్ మహేష్ కుమార్ అశ్విని పృథ్వి అప్రేజర్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల గతి ఏమిటి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిట్యాల శేఖర్

కోహెడ, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):




ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించకపోవడం, ఇంగ్లీష్ మాధ్యమం లేకపోవడం, తగినన్ని ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలు కొనసాగుతుండటం తో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ స్కూల్స్ వైపు మళ్లిస్తున్నారు. దీనిపై ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిట్యాల శేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు.సమావేశంలో మాట్లాడు తూ, ప్రభుత్వం విద్యపై చిన్నచూపు చూస్తోందని, నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన మండిపడ్డారు. ప్రతి ఏడాది బడ్జెట్లో విద్యకు తక్కువ నిధులు కేటాయించడం, ఉపాధ్యాయుల కొరత, సరైన విద్యా ప్రమాణాలు లేకపోవడం వల్ల పాఠశాలల పరిస్థితి దిగజారిపోతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు నాణ్యత కోల్పోతుండటం తో తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూళ్లను ఆశ్రయిస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ విద్య పూర్తిగా సంక్షోభంలో పడి పోతుందని ఆయన హెచ్చరిం చారు. పేద విద్యార్థులకు విద్య మరింత దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చాలంటే అన్ని సబ్జెక్టులకు తగిన ఉపాధ్యాయు లను నియమించాలి, ఇంగ్లీష్ మాధ్యమ బోధన అందుబాటులోకి తేవాలి, విద్యా రంగానికి తగిన నిధులను కేటాయించాలి అని డిమాండ్ చేశారు. లేదంటే, విద్యార్థులను ఏకం చేసి ఉద్యమస్ఫూర్తితో ముందుకు వెళ్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి, లేకపోతే పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుంది అని చిట్యాల శేఖర్ స్పష్టం చేశారు.

# బీజేపీతో బిఆర్ఎస్ చీకటి ఒప్పందం

చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి పూట్నూరి నరేందర్ రెడ్డి .మద్దతుగా సిద్దిపేట నియోజకవర్గం లో నిర్వహిస్తున్నటు వంటి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టభద్రుల కోర్డినేటర్లు గా నియమించి నటువంటి కౌన్సిలర్ సాకి ఆనంద్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబోద్దీన్ తో కలిసి పెద్దఎత్తున మండలం నుండి పట్టభద్రులు తరలివెళ్లడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉద్యమాల గడ్డ ఉద్యమాల నుండి వచ్చిన పార్టీ అని గొప్పలు చెప్పుకునే.బిఆర్ఎస్ నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి దొరకని పరిస్థితి ఎందుకు ఏర్పడిందని ప్రశ్నించారు గత 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ కుటుంబం దోచుకొని దాచుకున్నదానిని ఇప్పుడు అధికారంలో వున్నా కాంగ్రెస్ ప్రభుత్వంఎక్కడ కక్కించి ఊసలు లెక్కపెట్టిస్తుందో అని కేంద్రం లో వున్నా బీజేపీ పార్టీ తో కేసుల మాఫీ కోసం చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని అందుకే అభ్యర్థి ని పెట్టకుండా బీజేపీ పార్టీ కి సపోర్ట్ చేయడం సిగ్గుచేటన్నారు .అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీతోనే యువతకు ఉద్యోగఅవకాశాలు లభిస్తాయి. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పూట్నూరి నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్దులై పనిచేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరం, సెక్రటరీ కోరిమి రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుతా ప్రశాంత్, యూత్ మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్,నాయకులు పుచ్చాకాయల వెంకట్ రెడ్డి, నక్క రాజు,బర్ల స్వామి, నముండ్ల వినోద్,సిద్ధుల కుమార్ స్వామి,మాసం శేషు,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు



చేర్యాల ప్రజాజ్యోతి :

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ముస్త్యాల గ్రామానికి చెందిన ఎన్ ఆర్ ఐ ప్రతాపరెడ్డి ఆయన సతీమణి బాలామణి తో కలిసి కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లల ఉపాధి కోసం కంప్యూటర్ శిక్షణ ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. అదే సందర్భంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ప్రణీత మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు ఉపాధి నిర్మాణానికి అలాగే కంప్యూటర్లో స్కిల్స్ మరియు అధునాతన కోర్సులు నేర్చుకోవడానికి ఈ సహాయం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తపరిచారు. కంప్యూటర్ విభాగానికి 4,62,000 రూపాయలు కళాశాలకి బహూకరించడం జరిగింది. మరియు కళాశాలకి గ్రంథాలయం నిర్మించుటకై 1,00,000 రూపాయలు. ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ విషయం పై కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్త్యాల మాజీ సర్పంచ్ పి.ఎల్లారెడ్డి ,కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక డంపు పై పోలీసుల కొరడా

- అక్రమంగా డంపు చేసిన 20 టన్నుల ఇసుకను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, మద్దూర్ పోలీసులు



చేర్యాల ప్రజాజ్యోతి :

మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాలపల్లి హనుమాన్ టెంపుల్ సమీపంలో తుపాకుల శ్రీనివాస్, నివాసం జాలపల్లి పోతన యాదగిరి, నివాసం జాలపల్లి, అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక డంపు చేసినారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, మద్దూర్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఇసుక డంపులను స్వాధీనపరుచుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడు తున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ , 8712667445 ఆఫీసర్స్, 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి దుర్మరణం

అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)



ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధి లో చోటు చేసుకుంది. అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కర్ణాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ కు చెందిన వేముల సద్గుణ శేఖర్ తన ద్విచక్ర వాహనంపై పోల్కం పల్లి నుండి హయత్ నగర్ వైపు వెళుతుండగా మార్గమధ్యలో సంఘీ నగర్ సమీపంలోకి రాగానే తాను నడుపుతున్న బైక్ అదుపు తప్పి క్రింద పడిపోయాడు, దీంతో తలకు తీవ్రంగా గాయాలు కావడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతుని సోదరుడు నాగేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

## సురక్షిత నియమాల వల్లే అందరూ పదిలం

– సిఐ లిక్కి కృష్ణంరాజు

– విస్తృతంగా వాహనాల తనిఖీలు, సూచనలు



యాచారం, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):

వాహనాలను నిలిపివేసి పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పిఎస్ సిఐ కృష్ణంరాజు శనివారం మేడిపల్లిలో ద్విచక్ర వాహనాలను, కార్లను నిలిపి తనిఖీ చేసి వాహనదారులకు పలు సూచనలు చేశారు. ప్రయాణంలో వాహనదారులంతా తప్పకుండా సీటు బెల్టు, హెల్మెట్ ధరించాల న్నారు. డ్రైవింగ్ లైసెన్సులు, ఆర్సీలు, పొల్యూషన్ ఇతర అన్ని ధృవపత్రాలు ఉండేలా చూసుకోవాలని పత్రాలు ఏవి లేకుండా వాహనాలు నడపొద్దన్నారు. పరిమితికి మించిన వేగం పనికి రాదన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్ లేకుండా నడిపే వాహనాల పట్ల చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఇతరులకు ముప్పు వాటిల్లవచ్చని ఈ క్రమంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వొద్దన్నారు. సురక్షితమైన నియమాలు పాటించడం వల్లే అందరూ పదిలంగా ఉంటారని సూచించారు. వాహన తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దాబా హెూటల్లో దర్జాగా సిట్టింగ్

శామీర్ పేట్, ఫిబ్రవరి 22,(ప్రజాజ్యోతి)



దాబాల్లో లిక్కర్ తాగడం పై నిషేధం ఉన్నా జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు దాబాల్లో దర్జాగా సిట్టింగులు నిర్వహిస్తున్నారు. పలు దాబా హెూటళ్లల్లో మందుబాబుల విందులు నిత్యకృత్యం. దాబా యజ మానులు ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేక గదులను ఏర్పాటు చేయడమే కాకుండా అధిక ధరలకు మద్యం సరఫరా చేస్తున్నారన్న సమాచారంతో జినోమ్ వ్యాలీ పోలీసులు దాబా హెూటళ్ళు,ఫామౌస్‌లు, ఓపెన్ వెంచర్ లో శుక్రవారం పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇట్టి దాడుల్లో ఓపెన్ వెంచర్‌లో మద్యం సేవిస్తున్న 14 మంది పై కేసులు నమోదు చేశారు. సిద్దిపేట్ మెయిన్ రోడ్డులో దాబా హెూటల్లో మద్యం అనుమతించినందుకు రంగీల దాబా, రాయల్ దాబా, క్లాసిక్ దాబాల యజమానుల పై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.దాబాల్లో మద్యం విక్రయించడం, తాగడం నిషిద్ధమని, ఎవరైనా అనుమతిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జినోమ్ వ్యాలీ సీఐ వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

## మొయినాబాద్ ఏ.ర్ చికెన్ సెంటర్లో ఉచితంగా చికెన్ గుడ్లు పంపిణీ

– ప్రజలలో అపోహలను తొలగించడానికి 70% శాతం పైన వేడిలో ఉడికించిన చికెన్ తింటే ప్రమాదం లేదు అని

– చికెన్ సెంటర్ యజమాని సంజీవరెడ్డి

మొయినాబాద్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)



మొయినాబాద్ మున్సిపల్ లో ఓ చికెన్ సెంటర్ యజమాని రాష్ట్రంలో ప్రజలలో చికెన్ మరియు కోడి గుడ్లపైన ఉన్న అపోహలను తొలగించ డానికి వారిలో సైర్యాన్ని నింపడానికి విన్నుతంగా మొయినా బాద్ లో ఉన్నవారికి ఉచితంగా ఏ .ఆర్ .చికెన్ సెంటర్ యజమాని కే సంజీవ రెడ్డి చికెన్ మరియు కోడి గుడ్లు ఉచితంగా పంపిణి చేసారు. ప్రజలలో ఉన్న అవగాహనా లోపం వల్లే అందరు చికెన్ కు ఏదో రోగం సోకింది అని భయపడుతున్నారు అని ఆ ఆపనమ్మకాన్ని ప్రజలలో నుండి తీయడానికే అతను ఉచితంగా వాటిని ఇస్తున్నను అని, అదేవిధంగా 70 శాతం పైన వేడిలో చికెన్ ను ఉడకపెట్టి తింటే ఎటువంటి ప్రమాదం ఉండదు అని మనం మామూలుగానే 100 శాతం వేడిలో వండుతాం కావున చికెన్ వల్ల మరియు వాటి గుడ్ల వల్ల మనకు ఎటువంటి ప్రమాదం ఉండదు,అని యజమాని తెలిపారు. ఏది ఏమైనా ప్రజలలో అవగాహనా కల్పించడానికి యజమాని విన్నుతంగా ఆలోచన చేయడం అందరి దృష్టిని ఆకర్శించారు.

# క్రీడోత్సవ్ బహుమతుల ప్రధానోత్సవం






– బహుమతులు అందజేసిన స్థానిక ఎస్సై శిరీష

చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చెవెళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద, శివాజీ జయంతి సందర్భంగా క్రీడోత్సవ్ కార్య క్రమంలో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని కేజిఆర్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి స్థానిక ఎస్సై శిరీష, రాష్ట్ర సెక్రెటరీ రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై శిరీష మాట్లాడుతూ. చేతిలో రేఖలు కూడా వంకరగా ఉంటాయని కానీ సక్రమంగా మలుచుకుంటే జీవితంలో ప్రతి లక్ష్యం చేరుకోవచ్చని లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని విద్యార్థులో స్ఫూర్తి నింపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో కూడిన జీవితంలో ఉండాలని కావున ప్రతి ఒక్కరు పుస్తకాన్ని మైదానంగా భావించి చదవాలని పొందాలని ఆకాంక్షించారు. అనంతరం గెలు పొందిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. అనం తరం విద్యార్థులు నృత్య ప్రదర్శనతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్యాణ్ సూర్యప్రకాష్, జిల్లా కన్వీనర్ చందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్, నగర అధ్యక్షుడు శ్రీశైలం, గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నితీష్ రెడ్డి, విజయ్ కిషోర్ ప్రేమ్ అరవింద్ ఏబీవీ కార్యకర్తలు అనంత్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి కుంచం శ్రీనివాస్ రాఘవేందర్ చందు వివిధ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వడ్డించే బియ్యంలో ఎలుకల మల విసర్జన

– సిర్గాపూర్ ఎస్టీ ట్రైబల్ హాస్టల్ బియ్యం బస్థలో ఎలుకల మల విసర్జన, కుళ్ళిన కూరగాయలు

సిర్గాపూర్ ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రం లోని హాస్టల్లో తనిఖీ చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కూతురు. విద్యార్థుల కు నాణ్య మైన భోజనం పెట్టాల ని మాజీ ఎమ్మెల్యే కూతురు శ్రేయ రెడ్డి అన్నారు. శనివారం సిర్గాపూర్ ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్లో ఆమె తనఖీ చేశారు. ఎన్నికల్లో విద్యార్థులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఎస్టి ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్లో కూరగాయలు కుళ్లిపోయి ఉండటం, బియ్యం బస్తాల్లో ఎలుకల మల విసర్జన ఉండడంతో విద్యార్థులు తినే ఆహారం పట్ల నిర్లక్ష్యం తగదు అని మండిపడ్డారు. అనంతరం ఆమె వంటగదిని పరిశీలించి సిబ్బందిని పలు సూచనలు చేశారు.మెరుగైన విద్య,నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆమెతో పాటు నాయకులు సిబ్బంది ఉన్నారు.

## ఎస్ఎల్బిసి పనుల్లో ప్రమాదం జరగడం బాధాకరం

–సిపిఐ నాయకులు బాల నరసింహ




నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి

శ్రీశైలం ఏడమ గట్టు కాలువ పనుల్లో ప్రమాదం జరగడం బాధాకరమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.బాల నర్సింహ అన్నారు. శనివారం నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ రత్నాచారి భవన్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్బీసీ టెర్నల్ పనులు నిలిచిపోయి తిరిగి ప్రారంభించే ముందు టెర్నెలను పూర్తిగా పరీక్షించకుండా ఎక్కడైనా లీకేజీలు తదితర విషయాల పై సురక్షితంగా నాణ్యత పరీక్షలు చేయక పోవడం వలన ప్రమాదం జరిగిందని అన్నారు. నిర్మాణ సంస్థ జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కంపెనీ నిర్లక్ష్యం వల్లనే కార్మికుల ప్రాణాల మీదికి వచ్చిందని దీనికి పూర్తి బాధ్యత నిర్మాణ సంస్థ వహించి కార్మికుల కుటుంబాలకు అన్ని రకాలుగా ఆదు కోవాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన విధంగా కార్మికులను ఆదుకోవాలని అన్నారు. సమావేశంలో మారేడు శివ శంకర్ ,పెరుమల గోపాల్, కేశమల్లే శివకృష్ణ పాల్గొన్నారు.